www.trinetnews.com
# తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సంపుటి 01 సంచిక 26 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు శుక్రవారం సెప్టెంబర్ 04, 2026 పేజీలు:12 వెల.10/-

## మోదీ కోసం ఆ గిఫ్ట్ ఇద్దామనుకున్నా.. కానీ!: బెల్జియం ప్రధాని



2లో

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధం..



2లో



# నన్ను బెదిరిస్తే భయపడను

## స్నేహంతోనే నన్ను గెలవగలరు

- నేను ఎవరికీ గులామ్‌ను కాదు.. దోస్తీకి మాత్రమే
- ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ
- పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి
- పాతబస్తీ మెట్రోను పూర్తిచేసి తీరుతాం
- నాలాల ఆక్రమణల తొలగింపుతో మురుగు సమస్యకు చెక్
- పేదల ఇళ్లు తొలగిస్తే ఇందిరమ్మ ఇళ్లతో ఆదుకుంటాం
- హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తాం.. అసదుద్దీన్ ఒవైసీ



స్నేహంతోనే నన్ను గెలవగలరు. నేను ఎవరికీ గులామ్‌ను కాదు.. దోస్తీకి మాత్రమే గులామ్‌ను. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. గెలుపోటములు సహజం" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

హైదరాబాద్:
తననెవరూ బెదిరించవద్దని.. బెదిరిస్తే భయపడనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాతబస్తీలోని నల్గొండ ఎక్స్ రోడ్డు నుంచి ఒవైసీ జంక్షన్ వరకు నిర్మించిన భారీ స్టీల్ ఫ్లైఓవర్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పాల్గొని మాట్లాడారు. "బెదిరిస్తే భయపడను.

**ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ**
ఈ వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వం సకాలంలో నిధులు ఇవ్వలేదని సీఎం విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసి త్వరగా వంతెన పూర్తిచేసిందని చెప్పారు. తమ ప్రాంత అభివృద్ధి కోసం అసదుద్దీన్ ఒవైసీ ప్రభుత్వంతో పోరాటానికైనా సిద్ధంగా ఉంటారన్నారు. "ఈ ప్రాంతమంతా ఓల్డ్ సిటీ కాదు.. ఇది ఒరిజినల్ సిటీ.

2లో..

# బీజేపీ నేతలు సమాధానం చెప్పాల్సిందే

- రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు కాదు.. ఢిల్లీకి వెళ్లి మోదీని నిలదీయండి
- తెలంగాణ ప్రయోజనాలపై బీజేపీకి చిత్తశుద్ధి ఉందా?
- పెండింగ్ నిధులు, ప్రాజెక్టులపై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించరు?
- మెట్రో, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలకు అనుమతులు ఎప్పుడు?
- రీజినల్ రింగ్ రోడ్డుకు కేంద్రం నిధులు ఇవ్వాలి
- పన్నుల వాటాలో తెలంగాణకు న్యాయం చేయాలి
- బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఇచ్చినట్లే తెలంగాణకూ నిధులు ఇవ్వాలి
- ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి
- తెలంగాణ హక్కుల కోసం పోరాడే దమ్ము చూపించండి: పొన్నం



2లో..

హైదరాబాద్:
తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలో నెలకొన్న అంతర్గత పోరులో ఉనికిని కాపాడుకోవడానికే ఒకరిని మించి ఒకరు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. నిజంగా తెలంగాణ ప్రయోజనాలపై బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని నిలదీయాలని ఆయన డిమాండ్ చేశారు.
తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదంటూ ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు ఏ విధంగా మంజూరవుతున్నాయో తెలంగాణ విషయంలో ఎందుకు అదే విధానం అమలు కావడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే తమ ఉనికిని కాపాడుకోగలమని, పార్టీ అధిష్ఠానం తమను గుర్తిస్తుందని భావించడం సరికాదన్నారు.
ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన బీజేపీ నేతలు కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా తెలంగాణ హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలన్నారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ, పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు

# కవితకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- 'ది పయనీర్' పత్రిక వ్యవహారంలో నోటీసులు
- పరువు నష్టం ఆరోపణలు చేయొద్దని కోర్టు ఆదేశం
- కవితతో పాటు మరో 14 మందిపై ఆంక్షలు
- జర్నలిస్టులు, యూట్యూబ్ ఛానళ్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు కూడా నోటీసులు

2 లో

ఢిల్లీ:
'ది పయనీర్' పత్రిక వ్యవహారంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ పత్రికపై పరువు నష్టం ఆరోపణలు చేయొద్దని ఆమెను ఆదేశించింది. కవితతో పాటు మరో 14 మంది జర్నలిస్టులు, యూట్యూబ్ ఛానళ్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపైనా కోర్టు ఆంక్షలు విధించింది.





## టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అరెస్ట్.. ఆస్తులు చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే!

సూర్యాపేట:
సూర్యాపేట టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్యను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు, ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సురేఖ బర్తరఫ్..
## కొండా మురళి సంచలన ట్వీట్

- ఇదేం కొత్త కాదు.. ఇవాళ మేము.. రేపు ఎవరో
- పదవులు ఉన్నా లేకున్నా మా గౌరవం మాకు ఉంటుంది
- ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఎవరూ తట్టుకోలేరు
- అన్నీ గమనిస్తూనే ఉంటాం.. ప్రతిదానికి స్పందించకపోవచ్చు
- సురేఖ బర్తరఫ్‌కు గవర్నర్ ఆమోదం
- సీఎం రేవంత్‌తో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా భేటీ
- సురేఖ బర్తరఫ్, కేబినెట్ విస్తరణపై చర్చ
- మీడియా ముందు మీసం మెలేసిన కొండా మురళి

హైదరాబాద్:
కొండా సురేఖ భర్త మురళి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మాకు ఇదేం కొత్త కాదన్న మురళి.. ఇవాళ మేము.. రేపు ఎవరో? అంటూ వ్యాఖ్యానించారు. పదవులు ఉన్నా లేకున్నా మా గౌరవం మాకు ఉంటుంది. మేం ప్రతిదానికి స్పందించకపోవచ్చు..




2లో..



## సురేఖ బర్తరఫ్ స్వయంకృతాపరాధమే

- సీఎంకు బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరమేంటి?: ఆది శ్రీనివాస్
- కుటుంబ సభ్యులను అదుపులో పెట్టుకోవడంలో సురేఖ విఫలం
- రేవంత్‌పై పదేపదే విమర్శలు చేసి పార్టీని బలహీనపర్చే యత్నం
- సురేఖకు కాంగ్రెస్, ప్రభుత్వం ఎన్నో అవకాశాలు ఇచ్చాయి
- అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా పదేపదే తప్పులు
- సురేఖ వ్యవహారశైలిని అధిష్ఠానం సమగ్రంగా పరిశీలించింది
- క్రమశిక్షణారాహిత్యాన్ని సహించబోమని స్పష్టం

02

## ఒక్క పోటుతో.. చిన్నారెడ్డి ఫస్ట్ రియాక్షన్



2 లో

వనపర్తి:
పదవిపై తనకు వ్యామోహం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తనను తొలగించడం పట్ల ఆయన స్పందిస్తూ.. సీఎంను కలవలేదు. కలవాలనే ప్రయత్నం చేయలేదన్నారు. కష్టపడి ఈ స్థాయికి వస్తే.. ఒక్క పోటుతో కూల్చేశారు.



## డంపింగ్ యార్డుగా మారిన నదిని శుభ్రం చేసి.. సామాజిక స్పృహ చాటి!

- డంపింగ్ యార్డుగా మారిన నదికి విముక్తి
- అజ్నార్ నదిని ఒంటిచేత్తో శుభ్రం చేసిన యువకుడు
- ఈత రాకపోయినా వెనక్కి తగ్గని బిట్టూ
- ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపుతో నదికి కొత్త రూపు
- వ్యర్థాలను కంపోస్టుగా మార్చిన పర్యావరణ ప్రేమికుడు
- నది శుభ్రత కోసం సొంతంగా రూ.30 వేల ఖర్చు
- స్నేహితులతో కలిసి పరికరాలు, చెత్త డబ్బాల కొనుగోలు
- బిట్టూ సేవలకు ఆనంద్ మహీంద్రా ప్రశంసలు
- యువతకు ఆదర్శంగా నిలిచిన సామాజిక స్పృహ

సాధారణంగా డిగ్రీ చదివే విద్యార్థులు స్నేహితులతో కాలక్షేపం, పరీక్షలు, భవిష్యత్తు కార్యాచరణకే ఎక్కువ సమయం కేటాయిస్తుంటారు. కానీ, ఓ డిగ్రీ విద్యార్థి మాత్రం తన ఆలోచనలను పర్యావరణ పరిరక్షణ వైపు మళ్లించాడు. కాలుష్యం బారినపడిన ఓ నదిలో కొంత భాగం శుభ్రం చేసేందుకు ఉపక్రమించిన అతడు.. ఒంటి చేత్తో శుభ్రం చేసి శభాష్ అనిపించుకున్నాడు. అతడి సామాజిక స్పృహకు సంబంధించిన కథనాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

02




## స్మార్ట్ రేషన్ కార్డులపై ఒక ఊరి పేరు బదులు మరో ఊరి పేరు.. గందరగోళంపై లబ్ధిదారుల గరంగరం

కామారెడ్డి:
కామారెడ్డి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల గందరగోళం నెలకొంది. స్మార్ట్ రేషన్ కార్డుల్లో ఊర్ల పేరు తారుమారు కావడంతో కన్ఫ్యూజన్ క్రియేట్ అయింది.

2లో..

## హైకమాండ్‌ను సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారు: కొండా సురేఖ



2లో..

హైదరాబాద్:
తనను మంత్రివర్గం నుంచి తొలగించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ఆమెను బర్తరఫ్ చేయాలంటూ గవర్నర్‌కు సీఎం లేఖ పంపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొండా సురేఖ మీడియా సమావేశం నిర్వహించారు. "నా వివరణ తీసుకోకుండా బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నారు. ఉరిశిక్ష పడిన ముద్దాయిని కూడా చివరి కోరిక ఏంటని అడుగుతారు. ఏ తప్పు చేయకపోయినా.. ఎందుకు చేస్తున్నామో చెప్పకుండా నన్ను బర్తరఫ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం సెప్టెంబర్ 04, 2026
www.trinetnews.com

# డంపింగ్ యార్డుగా మారిన నదిని శుభ్రం చేసి.. సామాజిక స్పృహ చాటి!

మొదటిపేజీ తరువాయి

మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా బియోరా పట్టణానికి చెందిన బిట్టూ తబాహి డిగ్రీ చదువుతున్నాడు. స్థానికంగా ప్రవహించే అజ్నార్ నదిలో ఓ చోట భారీ స్థాయిలో చెత్త పేరుకుపోవడాన్ని గమనించాడు. ప్లాస్టిక్ వ్యర్థాలతో డంపింగ్ యార్డుగా కనిపిస్తోన్న నదిని చూసి ఎలాగైనా శుభ్రం చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ ఏడాది జనవరి 26న రంగంలోకి దిగాడు. అతడికి ఈత కూడా రాదు. గ్లౌజ్‌లు, బూట్లు లేకపోయినా వ్యర్థాలు తొలగించే పని మొదలుపెట్టాడు.

కొన్ని రోజులకే బిట్టూ చేతులతోపాటు తోడుగా వచ్చిన ఓ మిత్రుడి కాళ్లకూ ఇన్‌ఫెక్షన్ సోకింది. దీంతో కుటుంబీకులు ఇలాంటి పనులు వద్దని సూచించారు. అయినా బిట్టూ వెనకడుగు వేయలేదు. అందులోని వ్యర్థాలను బయటకు తీసి కంపోస్టుగా మార్చాడు. స్నేహితులతో కలిసి నగదు సేకరించి వ్యర్థాలను తొలగించేందుకు అవసరమైన పరికరాలు, చెత్త డబ్బాలను కొనుగోలు చేశాడు. బురదనూ తొలగించాడు. కొన్ని నెలల్లోనే ఆ నది శుభ్రంగా మారిపోయింది. ఇందుకోసం దాదాపు రూ.30వేలు ఖర్చు పెట్టాడట. యువకుడు చేసిన ఈ ప్రయత్నాలు కొన్ని రోజుల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఈ యువకుడి గురించి ఆనంద్ మహీంద్రా కూడా ఓసారి ప్రస్తావించారు. విమర్శలు వచ్చినప్పటికీ సామాజిక స్పృహ కనబరుస్తూ ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడంటూ కొనియాడారు. ఇదిలాఉంటే, బిట్టు ఇంటిపేరు తబాహి.. అంటే హిందీలో విధ్వంసం, వినాశనం అని అర్థం. అందుకు అనుగుణంగానే కాలుష్యాన్ని నాశనం చేయడమే తన ఆశయమని, ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన నదిని పునరుద్ధరించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నానని బిట్టూ చెప్పడం విశేషం.

# సురేఖ బర్తరఫ్.. కొండా మురళి సంచలన ట్వీట్

మొదటిపేజీ తరువాయి

కానీ అన్నీ గమనిస్తూనే ఉంటాం. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఎవరూ తట్టుకోలేరు" అంటూ కొండా మురళి ట్వీట్ చేశారు. అంతకుముందు హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియా ముందు కొచ్చిన కొండా మురళి.. మీసం మెలేశారు.

హైదరాబాద్ లోక్‌భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. సీఎంతో పాటు లోక్‌భవన్‌కు పలువురు క్యాబినెట్ మంత్రులు వెళ్లారు. కొండా సురేఖ బర్తరఫ్, క్యాబినెట్ విస్తరణ తదితర అంశాలపై గవర్నర్‌కు సీఎం వివరించారు. గవర్నర్‌తో సుమారు 30 నిమిషాల పాటు సమావేశమయ్యారు. కొండా సురేఖ బర్తరఫ్‌కు గవర్నర్ ఆమోదం తెలిపారు.ఇదేం కొత్త కాదు, ఉన్నది ఉన్నట్టు, కుండా బద్దలు కొట్టినట్టు మాట్లాడుతే ఎవ్వరు తట్టుకోరు! ఇవ్వాళ మేము, రేపు ఎవ్వరో.పదవులు ఉన్నా లేకున్న మా గౌరవం మాకు ఉంటుంది.

# నన్ను బెదిరిస్తే భయపడను

మొదటిపేజీ తరువాయి

పాతబస్తీలో అణువణువూ నాకు తెలుసు. మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నాం. అది పూర్తయితే పర్యాటకంగా, రవాణాపరంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటికే ఆరాంఘర్, మూసారాంబాగ్ వంతెనల నిర్మాణం పూర్తిచేశాం. పాతబస్తీ మెట్రోను పూర్తిచేస్తామని చెప్పాం.. చేసి చూపిస్తాం. నాలాలపై ఆక్రమణలను తొలగించి ముురుగు సమస్య లేకుండా చేస్తాం. ఎక్కడైనా పేదల ఇళ్లు తొలగిస్తే.. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. ప్రతి నెలా రేషన్‌కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం"అని రేవంత్ అన్నారు.

### రేవంత్‌ను చూసి కాంగ్రెస్‌కు మద్దతు: అసదుద్దీన్

అంతకుముందు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్నారు. రేవంత్‌ను చూసి కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆయన తనదైన పంథాలో పరిపాలన చేయాలన్నారు.

# టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అరెస్ట్.. ఆస్తులు చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే!

మొదటిపేజీ తరువాయి

ఆయన ఇళ్లలో గురువారం సోదాలు చేపట్టారు. సోమయ్య కార్యాలయంతో పాటు బంధువులు, అనుచరులకు చెందిన 7 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. సోదాల్లో భారీగా ఆస్తుల డాక్యుమెంట్లు, నగదు, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నారు.

సోమయ్యకు చెందిన 3 ఎకరాల 3 గుంటల వ్యవసాయ భూమి, సూర్యాపేట, హయత్‌నగర్ పరిధిలో 5 రెసిడెన్షియల్ ప్రాపర్టీలను గుర్తించారు. వీటిలో జీం1, జీం2, జీం4ంపెంట్‌హౌస్ భవనాలతో పాటు రెండు గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లు ఉన్నాయి. 8 ఓపెన్ ప్లాట్లు, రూ.4.63 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.13 లక్షల బ్యాలెన్స్, 709 గ్రాముల బంగారం, 1,750 గ్రాముల వెండి, రెండు కార్లు, మూడు ద్విచక్ర వాహనాలు, ఇంట్లో రూ.11 లక్షల విలువైన గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాంకులో 66 తులాల బంగారం తాకట్టు పెట్టి రూ.49 లక్షల గోల్డ్ లోన్ ఉన్నట్లు గుర్తించారు. ఏసీబీ లెక్కల ప్రకారం మొత్తం ఆస్తుల విలువ రూ.3,54,36,490 అని తేల్చారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ భారీగా ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. సోమయ్య ఆస్తులపై ఏసీబీ మరింత లోతుగా విచారణ కొనసాగిస్తోంది. నిందితుడిని హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నారు.

# సీఎంకు బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరమేంటి?: ఆది శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి



మంత్రి పదవి నుంచి కొండా సురేఖ బర్తరఫ్ ఆమె స్వయం కృతాపరాధమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆమెకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అనేక అవకాశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు.

"కుటుంబ సభ్యులను కొండా సురేఖ అదుపులో పెట్టుకోలేకపోయారు. ఈ విషయంలో ఆమె విఫలమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి పై పదేపదే విమర్శలు చేసి ప్రభుత్వాన్ని, పార్టీని బలహీనపర్చే ప్రయత్నం చేశారు. కొండా సురేఖ వ్యవహార శైలిని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమగ్రంగా పరిశీలించారు. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించవద్దనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారని కొండా సురేఖ అబద్ధాలు చెబుతున్నారు. సీఎంకు ఆ అవసరమేంటి?

ఆమెకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేదు. పదే పదే తప్పులు చేశారు. ముఖ్యమంత్రిపై కుటుంబసభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తుంటే కనీసం వారించలేదు. గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సీఎం సర్దుకుపోయారు. ఇప్పుడు కూడా నోటికొచ్చినట్లు మాట్లాడినా సీఎం ఎక్కడా బయటపడలేదు. సోనియా, రాహుల్‌పై గౌరవముంటే కాంగ్రెస్‌ను బలహీనపర్చే పనులు ఎందుకు చేశారు? కొండా సురేఖతో పాటు సీనియర్ నేత చిన్నారెడ్డిని కూడా పదవి నుంచి తప్పించారు. సీఎంకు చిన్నారెడ్డి చాలా ఇష్టమైన నాయకుడు. కానీ పార్టీకి నష్టం కలిగిస్తే ఎవరైనా ఒక్కటేనని సీఎం రేవంత్ భావించారు. పార్టీ, ప్రభుత్వాన్ని బలహీనపర్చే చర్యలను ఉపేక్షించబోమని అధిష్ఠానం స్పష్టం చేసింది" అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# హైకమాండ్‌ను సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారు: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

మంత్రి పదవి నుంచి నన్ను తొలగించే ఉద్దేశం కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదు. ఆ విషయం నాకు వంద శాతం తెలుసు. కానీ.. సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు. ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారా? నన్ను రాజీనామా చేయమంటారా? అని సీఎం బెదిరించారు. నాతో పాటు మాజీ ఓఎస్డీ సుమంత్‌పై కుట్ర చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం సోదరులు కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి కక్షగట్టారు. నాకు తెలియకుండా సుమంత్‌ను తప్పించారు. పోలీసులపై ఒత్తిడి తెచ్చి ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు.

### నేను తప్పు చేయలేదు.. అవమానంగా భావించను

నాపై చర్యలకు సిఫార్సు చేసిన క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి కూడా గతంలో కాంగ్రెస్‌ను తిట్టినవారే. గతంలో రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని దూషించారు. మంత్రి పదవి నుంచి తొలగించినందుకు నేనేమీ బాధపడట్లేదు. నేను తప్పుచేయలేదు.. బర్తరఫ్‌ను అవమానంగా భావించడం లేదు. మేం ప్రజాబలం ఉన్న నాయకులం.. జనం మా వెంటే ఉంటారు. మంత్రులు, ఎమ్మెల్యేలూ.. మీరు సంతోషంగా ఉన్నారా?గుండెల మీద చేయి వేసుకుని చెప్పాలి. బయటకు వచ్చి మీ బాధలు చెప్పుకోండి. ప్రజాప్రతినిధులకే పనులు జరగని పరిస్థితి నెలకొంది.

### కాంగ్రెస్‌కు రాజీనామా చేసే ఆలోచన లేదు

హామీలు నెరవేర్చకపోవడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితిపై ప్రభుత్వం సర్వే చేయించుకుంటే మంచిది. ఇప్పటికైనా అందరూ బయటకు వచ్చి ధైర్యంగా మాట్లాడాలి. పనులు జరగాలంటే ఎవరి వద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రజలకు సేవ, ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోతున్నామనే బాధ అందరిలోనూ ఉంది. బర్తరఫ్‌పై పునరాలోచించుకోమని చెప్పను.. పార్టీ తీరు మారాల్సిన అవసరముంది. మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే చాలా మార్పులు చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు. నావైపు ఒక వేలు చూపితే.. రేవంత్ వైపు నాలుగువేళ్లు చూపుతాయి. ప్లాన్–బిపై ఇంకా ఏమీ ఆలోచించుకోలేదు. ఎమ్మెల్యేగా కొనసాగుతా. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే ఆలోచన లేదు" అని కొండా సురేఖ అన్నారు.

# బీజేపీ నేతలు సమాధానం చెప్పాల్సిందే

మొదటిపేజీ తరువాయి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 13 సంవత్సరాలు అవుతున్నప్పటికీ తెలంగాణకు రావాల్సిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటాలో తెలంగాణకు న్యాయం జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో పెద్ద మొత్తంలో ఆదాయం కేంద్రానికి వెళ్తున్నప్పటికీ, తిరిగి రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్‌కు సంబంధించిన అంశాలు సహా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అన్ని పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్రం వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర హక్కులను సాధించడంలో బీజేపీ నేతలు ముందుకు రావాలని, అవసరమైతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు.. తెలంగాణ కోసం ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని ప్రశ్నించండి. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడే దమ్ము చూపించండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ నేతలకు సవాల్ విసిరారు.

# ఒక్క పోటుతో.. చిన్నారెడ్డి ఫస్ట్ రియాక్షన్

మొదటిపేజీ తరువాయి

నేను ఎవరిపైనా వ్యక్తిగత విమర్శలు చేయలేదు. కార్యకర్తలు నా దృష్టికి తీసుకొచ్చినా అంశాలనే మాట్లాడా అంటూ ఆయన వివరణ ఇచ్చారు.

పదవి ఉన్నా, లేకున్నా నా గౌరవం నాకుంది.. భవిష్యత్ కార్యాచరణపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చిన్నారెడ్డి అన్నారు. తన వర్గీయులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావొద్దని.. వస్తే మెడలు పట్టి గెంటేస్తానని ఎమ్మెల్యే అంటున్నారని తనతో కార్యకర్తలు ఆవేదన వెలిబుచుకున్న సందర్భంలో మాత్రమే అలా మాట్లాడానని తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డులపై ఒక ఊరి పేరు బదులు మరో ఊరి పేరు.. గందరగోళంపై లబ్దిదారుల గరంగరం

మొదటిపేజీ తరువాయి

సుమారు 3 వేల రేషన్ కార్డులు తప్పుల తడకగా ఉన్నాయి.మాచారెడ్డి,రామారెడ్డి పల్వంచ మండలాలలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులలో ఓ ఊరు పేరుకు బదులుగా మరో ఊరు పేరు ఉండటమే ఇందుకు కారణం. ఇస్రోజివాడి గ్రామంలో 501 కుటుంబాల గాను 499 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి.

గ్రామంలోని పంపిణీ చేసిన అన్ని రేషన్ కార్డులో ఇస్రోజివాడి గ్రామం పేరు బదులు ఉగ్రవాయి గ్రామంగా ప్రింట్ అయి ఉంది. పిన్ కోడ్ నెంబర్ 503144కు బదులు 503111 గా ప్రింటింగ్ అయింది. చిన్న మల్లారెడ్డి గ్రామంలో 400 రేషన్ కార్డులపై చిన్న మల్లారెడ్డి గ్రామంకు బదులు చిన్న చేగురు గ్రామంగా ప్రింటింగ్ అయింది. రామారెడ్డి మండలంలో అన్నారం గ్రామంకు బదులు మద్దికుంట గ్రామంగా 605 కార్డులు ప్రింటింగ్ అయింది.

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రామేశ్వర్ పల్లి గ్రామంకు బదులు రామ్ రెడ్డి పల్లిగా 400 రేషన్ కార్డులపై ప్రింటింగ్ అవడంతో గ్రామస్తులు విస్తుపోయారు. పల్వంచ మండలంలోని పోతారం, బంద రామేశ్వర్ పల్లి గ్రామాలలో గ్రామాల పేరుకు బదులు పల్వంచ గ్రామంగా ప్రింటింగ్ అయింది. ఊరు పేర్లు తారుమారు కావడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

ఆధార్ కార్డుపై ఓ ఊరి పేరు, రేషన్ కార్డుపై మరో ఊరు పేరు ఉండటంతో భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అందవేమోనని భయాందోళన వ్యక్తం చేశారు. సుమారుగా 3 వేల రేషన్ కార్డుల విషయంలో తప్పులు జరిగినట్లుగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు.

# మోదీ కోసం ఆ గిఫ్ట్ ఇద్దామనుకున్నా.. కానీ!: బెల్జియం ప్రధాని



మొదటిపేజీ తరువాయి

భారత పర్యటనకు విచ్చేసిన బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ప్రధాని నరేంద్ర మోదీకి ఓ అరుదైన కానుక ఇవ్వాలనుకున్నారు. బెల్జియంలోని అత్యుత్తమ చాక్లెట్‌తో ప్రత్యేకంగా రూపొందించిన ఇండియా గేట్ ప్రతిరూపాన్ని బహుమతిగా తీసుకొచ్చారు. అయితే, భారత్‌కు చేరుకునేలోపే అనుకోని ఇబ్బంది ఎదురవ్వడంతో.. ప్రయాణ సమయంలోనే ఆ సున్నితమైన చాక్లెట్ శిల్పం కరిగిపోయింది. దీంతో ఈ అపురూప కానుకను ఆయన మోదీకి అందించలేకపోయారు. ఎంతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన కానుక ఇలా మార్గమధ్యంలోనే పాడైపోవడంతో ఆయన నిరాశ చెందారు. మరో ప్రతిరూపం బెల్జియంలో సిద్ధంగా ఉందని.. ఎలాగైనా దాన్ని మోదీకి సురక్షితంగా అందిస్తానని చెప్పారు.

చాక్లెట్లు దౌత్య సంబంధాలకు చాలా మంచివి కానీ, దౌత్య ప్రయాణాలకు మాత్రం అంత మంచివి కాదని అర్థమైందని వెవర్ సరదాగా చమత్కరించారు. మొదటి ప్రపంచ యుద్ధంలో బెల్జియం తరఫున పోరాడిన భారత సైనికుల వీరత్వం, త్యాగాలను స్మరించుకునేలా ఈ చాక్లెట్ రూపొందించారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. శాంతి ప్రయత్నాలకు భారత్ సిద్ధమే



మొదటిపేజీ తరువాయి

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు మధ్యవర్తిత్వం సహా ఎలాంటి సహాయం అందించేందుకైనా భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఆ రెండు దేశాలు కోరితే శాంతి స్థాపనకు కృషి చేస్తామన్నారు. యుద్ధక్షేత్రంలో ఈ వివాదం పరిష్కారం కాదు అనేది భారత్ వైఖరి అని మరోసారి స్పష్టం చేశారు. సంప్రదింపులు, దౌత్యపరమైన చర్చలతోనే వీటికి ముగింపు ఉంటుందన్నారు. షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ అయిన కొన్ని రోజులకే విదేశాంగ మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రస్తుతం ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న ఎస్ జైశంకర్.. ఆ దేశ విదేశాంగ మంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వాణిజ్య నౌకలపై ఇటీవల జరుగుతున్న దాడులు, నల్ల సముద్రంలో భద్రతా పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా భారత నావికులపై జరుగుతున్న దాడులపై జైశంకర్ ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇదిలాఉంటే, మూడు రోజుల పర్యటనలో భాగంగా విదేశాంగ మంత్రి జైశంకర్ సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు ఉక్రెయిన్, పోలాండ్‌లలో పర్యటించనున్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం.. ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రతా పరిస్థితులపై ఆయా దేశాల దౌత్యవేత్తలతో చర్చించనున్నారు.

# బౌద్ధ సన్యాసిగా మారేందుకు.. రూ.47 కోట్ల కంపెనీ అమ్మకానికి!



థాయ్‌లాండ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. బౌద్ధ సన్యాసిగా మారే ప్రణాళికల్లో భాగంగా తన ఐస్‌క్రీమ్ కంపెనీని రూ.47 కోట్లకు అమ్మకానికి పెట్టారు. కొనుగోలుదారుని పరిచయం చేసిన వారికీ సుమారు రూ.1.4 కోట్లు ఫీజుగా చెల్లిస్తానని ఆయన ప్రకటించినట్లు స్థానిక మీడియా తెలిపింది. సిరిపాంగ్ అకారశ్రీయుక్ అనే వ్యాపారవేత్త 1999లో 'హావెల్స్' పేరుతో ఐస్‌క్రీమ్ కంపెనీని స్థాపించారు. ఒకప్పుడు ఎంతో పేరు పొందిన ఈ బ్రాండ్.. పోటీ మార్కెట్ వంటి కారణాలతో వెనుకబడిపోయింది.

ఈ క్రమంలోనే సంసార జీవితాన్ని విడిచిపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సిరిపాంగ్ ఇటీవల ప్రకటించారు. బౌద్ధ సన్యాసిగా మారాలని 15 ఏళ్లుగా ప్రణాళిక వేసుకుంటున్నట్లుగా చెప్పారు. దీనికి ఇంకా రెండేళ్ల సమయం ఉందని.. ఆ లోపు ఓ ఆశ్రమాన్ని స్థాపించి, అక్కడ తాను ధ్యాన సాధన చేస్తానని చెప్పారు. జ్ఞానోదయం పొందడం కోసం ఆధ్యాత్మిక సాధనకు తనను తాను అంకితం చేసుకోవడమే దీర్ఘకాలిక లక్ష్యమని వెల్లడించారు. ఆయన బౌద్ధమతంపై అనేక రచనలు చేశారు. బుద్ధుని బోధనలపై ప్రసంగాలూ ఇచ్చారు.

# పదేళ్ల కిందటే మోదీ ఏఐ గురించి మాట్లాడారు: ఎన్విడియా సీఈవో



ప్రధాని నరేంద్ర మోదీ దశాబ్దం క్రితమే దూరదృష్టితో ఆలోచించి ఏఐ గురించి మాట్లాడారని ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ అన్నారు. ప్రపంచ ఐటీ రంగంలో భారత్ తిరుగులేని శక్తిగా ఎదిగిందని.. ఇప్పుడు ఏఐ రూపంలో కొత్త టెక్నాలజీ వైపు దూసుకుపోతోందన్నారు. భారతీయ కంపెనీలు, స్టార్టప్‌లు ఏఐ సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకోవడంతోపాటు.. దాని అభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. బలమైన ఏఐ ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకు భారత్‌కు చాలా మంచి అవకాశాలు ఉన్నాయని హువాంగ్ తెలిపారు. నార్త్ కరోలినాలోని చాపెల్ హిల్‌లో జీ20 ఇన్నోవేషన్ మినిస్టీరియల్ సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏఐ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని.. అందుకనుగుణంగా దేశాలు మరింత వేగంగా ముందుకు సాగాలని హువాంగ్ సూచించారు. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ.. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్య శిక్షణ

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం సెప్టెంబర్ 04, 2026
www.trinetnews.com

# కాంగ్రెస్ పాలనపై తలసాని ఫైర్





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్,3.**
ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బ్రహ్మాండమైన పాలన చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో వైఫల్యాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డులను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక ఆచరణ సాధ్యం కాని హామీలనిచ్చి అధికారంలోకి వచ్చాక ఏ విధంగా మోసం చేసిందో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చార్జిషీట్ ను విడుదల చేశారని తెలిపారు. వారం రోజుల పాటు అన్ని డివిజన్ లలో కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులను ప్రభుత్వం మోసం చేసిన తీరును ప్రజలకు వివరించాలని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు చేస్తూ అవి తామే చేశామని చెప్పుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సనత్ నగర్ టిమ్స్, ముసారాం బాగ్ బ్రిడ్జి, సైదాబాద్ బ్రిడ్జి ఎవరి హయాంలో చేపట్టారో ప్రజలకు తెలియదా అని పేర్కొన్నారు. పనులు పూర్తి కాకుండానే ప్రారంభించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ, వికలాంగుల పెన్షన్ 6 వేలు చేస్తామని, విద్యార్థినీలకు స్కూటీ లు ఇస్తామని మేనిఫెస్టో లో ప్రకటించలేదా అని ప్రశ్నించారు. స్కాలర్ షిప్ లు, ఫీజు రీ యంబర్స్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల విద్యార్థుల జీవితాలతో ఈ ప్రభుత్వం ఆటలాడుకుంటున్నదని విమర్శించారు. అస్తవ్యస్తమైన పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ బ్రహ్మాండమైన పాలన చేశామని పెద్ద పెద్ద ప్రకటనలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పాలనను గాలోకొదిలేసి ఢిల్లీలో ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మీ కొట్లాటలు, దోపిడీలతోనే సరిపోయిందని విమర్శించారు. మీ మోసాలను, మీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, మిమ్మల్ని గద్దె దించే వరకు నిరంతరం పోరాడతామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు టి. శ్రీహరి, కిషోర్, నరేందర్ రావు, లక్ష్మీపతి, ఏసూరి మహేష్, కొండాపురం మహేష్ యాదవ్, సురేష్ గౌడ్, ప్రేమ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రమణ, అనిత, నాగలక్ష్మి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## 4 న కృష్ణస్వామి జయంతి వేడుకలు .

కృష్ణస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు.



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ,సెప్టెంబర్,3,**
ఈ నెల నాలుగవ తేదీన కొరివి కృష్ణస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీూచీూ×ూాూూాజు డివిజన్ పరిధి బోయగుడలోని ముదిరాజ్ మహాసభ భవన్ లో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు,సంఘసంస్కర్త, మాజీ మేయర్ దివంగత కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 133 వ జయంతి వేడుకలను బోయగుడాలోని ముదిరాజ్ భవన్లో ఈ నెల 4 వ తేదీ శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,రాష్ట్ర బి సి సంక్షేమ,అభివృద్ధి సంస్థ సలహాదారు వి.హనుమంతరావు,ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ లు హాజరుకానున్నట్లు తెలిపారు.ఉత్సవ కమిటీ సభ్యులు అధ్యక్షులు జి.దివాకర్ ముదిరాజ్,ఉపాధ్యక్షుడు మన్మోహన్ ముదిరాజ్,ప్రధానకార్యదర్శి కృష్ణమూర్తి ముదిరాజ్,గొడుగు ఆంజనేయులు,సురేందర్,వెంకట్రావు,మంద శ్రీనివాస్,నీలం శ్రీనివాస్,నరేష్ కుమార్,రాజేంద్ర ప్రసాద్,లక్ష్మణరావు, శ్రీనివాస్.

# 4 న కృష్ణస్వామి జయంతి వేడుకలు .

కృష్ణస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు.

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ,సెప్టెంబర్,3,**
ఈ నెల నాలుగవ తేదీన కొరివి కృష్ణస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీూచీూ×ూాూూాజు డివిజన్ పరిధి బోయగుడలోని ముదిరాజ్ మహాసభ భవన్ లో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు,సంఘసంస్కర్త, మాజీ మేయర్ దివంగత కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 133 వ జయంతి



వేడుకలను బోయగుడాలోని ముదిరాజ్ భవన్లో ఈ నెల 4 వ తేదీ శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,రాష్ట్ర బి సి సంక్షేమ,అభివృద్ధి సంస్థ సలహాదారు వి.హనుమంతరావు, ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ లు హాజరుకానున్నట్లు తెలిపారు.ఉత్సవ కమిటీ సభ్యులు అధ్యక్షులు జి.దివాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు మన్మోహన్ ముదిరాజ్,ప్రధానకార్యదర్శి కృష్ణమూర్తి ముదిరాజ్,గొడుగు ఆంజనేయులు, సురేందర్, వెంకట్రావు, మంద శ్రీనివాస్,నీలం శ్రీనివాస్,నరేష్ కుమార్, రాజేంద్ర ప్రసాద్,లక్ష్మణరావు, శ్రీనివాస్.

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై నిరసన



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్,3.**
కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన వైఫల్యాలను ఎండగడుతూ దీ=ూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ యాదవ్ గార్ల పిలుపు మేరకు పద్మారావు నగర్ చౌరస్తాలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దీ=ూ పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు... మహిళకు 2500 ఆర్థిక సహాయం,కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం,విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని ఎన్నికల సమయం లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న తర్వాత కూడా రాష్ట్రంలో హామీల్ని నెరవేర్చలేదని పవన్ కుమార్ విమర్శించారు ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని అందుకు నిరసనగా పద్మ రావు నగర్ డివిజన్ లో 4 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు..

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్ డే లీగ్ ఛాంపియన్ మ్యాచ్‌లో ధ్రువ్ ‌శ× సి.సి. జట్టు అద్నాన్ సి.సి.తో తలపడింది.

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:**




వియాన్ అగర్వాల్ బ్యాటింగ్.. దీపక్ కుమార్ స్పిన్‌తో ధ్రువ్ ‌శ× సి.సి.కు ఉత్కంఠ విజయం
మొదట బ్యాటింగ్ చేసిన ధ్రువ్ XI సి.సి. జట్టు 47 ఓవర్లలో 224 పరుగులకు ఆలౌటైంది. వియాన్ అగర్వాల్ 87 బంతుల్లో 7 ఫోర్లతో 76 పరుగులు చేయగా, సిద్దార్థ నాగుల 46 బంతుల్లో 4 ఫోర్లతో 31 పరుగులు చేశాడు.225 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అద్నాన్ సి.సి. జట్టు 49 ఓవర్లలో 221 పరుగులకు ఆలౌటైంది. దీంతో ధ్రువ్ ‌శ× సి.సి. 3 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది.
ధ్రువ్ ‌శ× బౌలర్లలో దీపక్ కుమార్ 10 ఓవర్లలో 52 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టగా, బి. నిద్విత్ క్రిష్ 9 ఓవర్లలో 32 పరుగులు ఇచ్చి 2 వికెట్లు సాధించాడు.జట్టు సమష్టి స్ఫూర్తితో అద్భుత విజయాన్ని సాధించిన ఆటగాళ్లను ధ్రువ్ ‌శ× సి.సి. అధ్యక్షుడు ఎల్. మహేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు ఎల్. శివరామ్ ప్రసాద్, కార్యదర్శి ఎల్. గంగాధర్ తిలక్ అభినందించారు.

# సెప్టెంబర్ 8న ఓయూ 85వ స్నాతకోత్సవం..

**640 పరిశోధనా డిగ్రీలు.. 71 బంగారు పతకాలు ప్రదానం..**
**ఛాన్స్ లర్ హోదాలో హాజరుకానున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా..**




**తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3 :**
తెలంగాణ రాష్ట్ర విద్యావీచికగా పేరొందిన ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవానికి ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 8న ఉదయం 9 గంటలకు ఓయూ ఠాగోర్ ఆడిటోరియంలో స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలిపారు. ఓయూ అతిథి గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్. జితేంద్ర కుమార్ నాయక్, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డితో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు.
తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఓయూ కులపతి శివ ప్రతాప్ శుక్లా స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించనుండగా.. భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డా. కృష్ణ ఎం. ఎల్లా ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నారు. విశ్వవిద్యాలయంలోని 12 పీఠాలకు (ఫ్యాకల్టీ లకు) చెందిన వివిధ విభాగాల విద్యార్థులు, పరిశోధకులకు మొత్తం 640 పరిశోధనా డిగ్రీలు (పిహెచ్‌డీలు) ప్రదానం చేయనున్నారు. ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 71 బంగారు పతకాలు అందజేయనున్నారు.

**క్రమశిక్షణకు పెద్దపీట.. ప్రత్యేక ఏర్పాట్లు..**
స్నాతకోత్సవాన్ని విశ్వవిద్యాలయ ప్రతిష్టకు తగ్గట్టుగా ఘనంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు బోధన, బోధనేతర సిబ్బంది, వివిధ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయని వీసీ తెలిపారు. డిగ్రీ, బంగారు పతక గ్రహీతలు, వారి కుటుంబ సభ్యులు, ప్రముఖులు, స్పాన్సర్లు, మీడియా కోసం ప్రత్యేక సీటింగ్, పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

**ప్రత్యక్ష ప్రసారం.. ప్రత్యేక సెల్ఫీ పాయింట్లు..**
కార్యక్రమాన్ని యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, అధికారిక లింక్ ను ముందుగానే వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. ఆడిటోరియంలో అధికారికంగా అనుమతించిన విశ్వవిద్యాలయ ఫోటోగ్రఫీ, వీడియో చిత్రీకరణకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోల కోసం ప్రధాన కార్యక్రమ ప్రాంతమైన 'వెల్' లోకి ప్రవేశించరాదని సూచించారు. విద్యార్థులు, పరిశోధకులు, వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఫోటోగ్రఫీ, సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్నాతకోత్సవ అధికారిక ఛాయాచిత్రాలను అనంతరం ఓయూ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని అధికారులు వెల్లడించారు.

## మంగళసూత్రం చోరీ చేసి... షోరూం ప్రతినిధితో మాట్లాడిన అర్చకుడు

పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలోని భ్రమరాంబ అమ్మవారి మంగళసూత్రం మాయం కేసులో నిందితుడు కొండవీటి రణధీర్ (ఆలయానికి సంబంధం లేని అర్చకుడు)ను అరెస్టు చేసిన పోలీసులు కొన్ని కీలక విషయాలు వెల్లడించారు. సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించినప్పుడు రణధీర్‌ను ప్రశ్నించగా.. తనకేమీ తెలియదని సమాచారం ఇచ్చారని డీఎస్పీ మురళీకృష్ణ చెప్పారు. రణధీర్ ఇంట్లోని పడక గదిలో పరుపు తీయగా రెండు మంచాల మధ్యలోని ఖాళీ స్థలంలో మంగళసూత్రాన్ని గుర్తించామన్నారు. ఇది ఎక్కడిదని అతని తల్లిని ప్రశ్నించగా.. తన కుమారుడు కొప్పురావూరు ఆలయం నుంచి తెచ్చాడని, నకిలీ బంగారమని చెప్పినట్టు తెలియజేశారు. చివరకు భ్రమరాంబ అమ్మవారిదని అంగీకరించారన్నారు.

## డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా

**హైదరాబాద్ ట్రైన్ నైట్ న్యూస్నవంబర్2/09/2026**




మెట్టుగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ రాజేందర్ యాదవ్ ఆఫీస్ వద్ద.
చరిత్రకే ఒక్కడు ప్రజల మనసులో చిర స్థాయి గా నిలిచిన మహా నేత డాక్టర్ వైఎస్ ఆర్ గారి17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు సికింద్రాబాద్ ఇంచార్జి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ఆదం సంతోష్ కుమార్ మరియు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ అర్పింస్తున్నాము ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ బెన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహ నాయక్, ప్రభాకర్, జాక్, శ్రీనివాస్ , నర్సింగ్ ,జిత్తు, లక్ష్మి నారాయణ, లింగం, పొట్టి శ్రీను, కంటయ్య, అంజయ్య మహిళా నాయకురాలు భారతి, ఎలిజబెత్, రూతు క్లారి, సుజాత, నిర్మల, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధులను కుటుంబ సభ్యులకు అప్పగించిన చిలకలగూడ పోలీసులు




తప్పిపోయి ఆశ్రయం పొందుతున్న ఇద్దరు మహిళల ఆచూకీ కనుగొని, వారిని కుటుంబ సభ్యుల వద్దకు చేర్చడంలో చిలకలగూడ పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఆగస్టు 31న చిలకలగూడ పరిధిలో కనిపించిన బాలమణి, గోవిందమ్మలను పోలీసులు తొలుత డ్రీమ్ ఇండియా హోమ్‌లో చేర్పించారు. అనంతరం వారి వివరాలు, ఫోటోల ఆధారంగా పోలీసులు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా విచారణ చేపట్టారు.ఈ క్రమంలో సమాచారం అందుకున్న గోవిందమ్మ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తగిన వివరాలు అందించి ఆమెను ఇంటికి తీసుకెళ్లారు. మరోవైపు వికారాబాద్‌కు చెందిన బాలమణి ఫోటోను పత్రికల్లో చూసిన ఆమె కుటుంబ సభ్యులు వెంటనే చిలకలగూడ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. వారి గుర్తింపును ధృవీకరించుకున్న పోలీసులు డ్రీమ్ ఇండియా హోమ్ నుంచి బాలమణిని తీసుకొచ్చి బంధువులకు అప్పగించారు.ఇన్‌స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్ చొరవ తీసుకుని ఇద్దరు మహిళలను వారి కుటుంబాల వద్దకు క్షేమంగా చేర్చారు. తమ వారిని సురక్షితంగా అప్పగించినందుకు బాధితుల కుటుంబ సభ్యులు చిలకలగూడ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం సెప్టెంబర్ 04, 2026
www.trinetnews.com

# గణేష్ ఉత్సవాలపై శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు..




**శాంతియుతంగా, సురక్షితంగా ఉత్సవాల నిర్వహణకు చర్యలు..**

**నిమజ్జన మార్గాల్లో విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు తొలగించాలని ఆదేశాలు..**

తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:

రానున్న గణేష్ చతుర్థి ఉత్సవాలు, విగ్రహ నిమజ్జన ఊరేగింపులను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సికింద్రాబాద్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నాన్‌టీచింగ్ ఫంక్షనల్ హాల్‌లో జోనల్ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. డీసీపీ రక్షిత కె. మూర్తి, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోలీస్, జీహెచ్ఎంసీ, టీజీ ఎస్పిడిసిఎల్, హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ బి, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, 108 అత్యవసర వైద్య సేవల శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పౌర సౌకర్యాలు, విద్యుత్ సరఫరా, బారికేడింగ్, రహదారి మరమ్మతులు, పారిశుద్ధ్యం, అగ్నిమాపక భద్రత, అత్యవసర వైద్యం, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లపై అధికారులు సమగ్రంగా చర్చించారు. ప్రధాన నిమజ్జన మార్గాల్లో




వాహనాలు, విగ్రహాల ఊరేగింపులకు ఆటంకం కలగకుండా వేలాడుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని జీహెచ్ఎంసి హార్టికల్చర్ విభాగాన్ని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి భద్రపరచాలని టీజీ ఎస్పిడిసిఎల్‌ను డీసీపీ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేస్తామని హామీ ఇచ్చాయి. ఉత్సవ నిర్వాహకులు, ప్రజలు పోలీసులతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖలకు సహకరించి గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా విజయవంతం చేయాలని డీసీపీ కోరారు.

# సంగారెడ్డిలో కాంగ్రెస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ



**▶కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా నిర్వహణ**

**▶కంది, కొండాపూర్, సంగారెడ్డిలో జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కంది,



కొండాపూర్ మండల కేంద్రాలతో పాటు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన ర్యాలీలను డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సంగారెడ్డి పట్టణంలోని రామ్ మందిర్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ భవానీ మందిర్, నల్సాబ్ గడ్డ, రుక్మిణి థియేటర్, శాంతినగర్, రాజంపేట, ఇందిరానగర్, తార డిగ్రీ కాలేజ్, బైపాస్ రోడ్డు మీదుగా ఐబీ నెహ్రూ జంక్షన్ వరకు కొనసాగింది. ర్యాలీ అనంతరం ఐబీ జంక్షన్ వద్ద మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాలకు నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలతో పాటు పలు అదనపు సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, కోటికి పైగా రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టిందని



తెలిపారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం ఆశించిన స్థాయిలో అమలు కాలేదని విమర్శించిన ఆమె, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ ప్రభు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, జార్జ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్, కంది సర్పంచ్ శ్రీరామ్, రమేష్, భూమేష్, ఫయాజ్, అన్వర్, సురేష్, కిరణ్, వంశీ, రవీందర్ నాయక్, శ్రీశైలం, ప్రశాంత్, రాజు గౌడ్, హరీష్, తాహెర్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో వైభవంగా ఓనం వేడుకలురంగులు, సంస్కృతి, స్నేహభావంతో కేరళం సాంస్కృతిక వారసత్వాన్ని చాటాయి.

సంగారెడ్డి, సెప్టెంబర్ 03,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం కేరళం గొప్ప సాంస్కృతిక వారసత్వమైన ఓనం పండుగను ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రంగులు, సంస్కృతి, స్నేహభావంతో నిర్వహించే ఈ ఉత్సవాలు గీతం విద్యార్థులు, అధ్యాపకులను ఒకచోట చేర్చాయి. కేరళ సాంప్రదాయ పంటల పండుగ అయిన ఓనం, మలయాళీ మాసమైన చింగంలో జరుపుకుంటారు. ఇది ఆగస్టు–సెప్టెంబరు నెలల్లో వస్తుంది. పది రోజుల పాటు జరిగే ఈ పండుగ, పౌరాణిక రాజు మహాబలినిస్మరించుకుంటూ, కృతజ్ఞత, శ్రేయస్సు, ఐక్యత, సోదరభావ స్ఫూర్తిని చాటుతుంది. ఈ పండుగ కేరళంకు ప్రకృతితో ఉన్న గాఢమైన అనుబంధాన్ని, దాని సంగీతం, నృత్యం, క్రీడలు, సామూహిక వేడుకల యొక్క గొప్ప సంప్రదాయాలను కూడా ప్రతిబింబిస్తుంది. గీతం హైదరాబాదు ప్రాంగణంలో రంగురంగుల పూలు, సాంప్రదాయ సంగీతం, ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలతో



కళకళలాడింది. విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, వివిధ రకాల పండుగ కార్యక్రమాల ద్వారా కేరళ సంప్రదాయాల వైభవాన్ని ప్రదర్శించారు. ఈ వేడుకలు కేరళం యొక్క రుచికరమైన వంటకాలతో పాటు, విశిష్ట పాకశాస్త్ర వారసత్వాన్ని చాటిచెప్పే అద్భుతమైన ఓనం సద్య విద్యార్థులను లొట్టలేయించింది. పండుగ వాతావరణానికి మరింత శోభను చేకూరుస్తూ, కేరళ సాంప్రదాయ ‘చెండ మేళం’తో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది. ఇది ప్రాంగణాన్ని లయ, వైభవంతో నింపింది. ఈ వేడుక విద్యార్థులను, అధ్యాపకులను ఆనందం, ఐక్యత,



సాంస్కృతిక వినిమయం అనే స్ఫూర్తితో ఒకచోట చేర్చింది. ఈ ఉత్సవాలు భారతదేశపు విభిన్న సాంస్కృతిక సంప్రదాయాలను గౌరవిస్తూనే, ఐక్యతను, బలమైన సామాజిక భావవను పెంపొందించాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబించాయి. గీతం హైదరాబాదులో జరిగిన ఈ ఉత్సాహభరితమైన ఓనం వేడుకలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని కలిసి జరుపుకున్నప్పుడు అది ఐక్యతా బంధాలను, అనుబంధాన్ని బలపరుస్తుందనే విషయాన్ని చక్కగా గుర్తు చేశాయి.

# త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఖమ్మం...

**▶కిడ్నాప్ కేసులో ముగ్గురు నిందితులకు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష**

ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కిడ్నాప్ కేసులో ముగ్గురు నిందితులకు గౌరవనీయ మూడోవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, ఖమ్మం నందు గౌరవ జడ్జి శ్రీ అరవ ప్రవీణ్ గారు ఒక్కొక్కరికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, అదేవిదంగా ఒక్కొక్కరికి రూ.5,000/- జరిమానా, మొత్తం రూ.15,000/- జరిమానా విధించారని ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. జరిమానా చెల్లించని పక్షంలో ఒక్కొక్కరు అదనంగా 3 నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాల్సి ఉంటుందని వివరించారు.

కేసు వివరాల ప్రకారం :



ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో Cr.No.83/2018 U/s 365 IPC, CC.No.285/2018గా నమోదైన కేసులో చక్కిలెల ఏ నాగమళ్ల సతీష్ (A1), చక్కిలెల సంతోష్ (A2), చక్కిలెల సుమన్ (A3) నిందితులుగా ఉన్నారు. 2018 ఏప్రిల్ 20 న రాత్రి సమయంలో ఖమ్మం కిన్నెరసాని థియేటర్ ఎదురుగా ఉన్న కిరాణా జాగిరి మర్చంట్స్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన వివాహ కార్యక్రమంలో కొత్త విశ్వనాథంతో గొడవపడి, అతనిని బలవంతంగా కారులో ఎక్కించుకొని కిడ్నాప్ చేసి, రహస్య ప్రదేశంలో అక్రమంగా నిర్బంధించినట్లు కేసు నమోదైందని తెలిపారు. ఈ మేరకు భార్య కొత్త గీత 2018 ఏప్రిల్ 21 న ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై చార్జ్‌షీట్ దాఖలు చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ ఖ. వెంకన్న బాబు, (ప్రస్తుతం DSP, ఇల్లందు) పనిచేశారు. బ్రీఫింగ్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ జీ. మోహన్ బాబు, ఇ్వారా శ్రీమతి ూ. గాయత్రి సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ నిర్వహించగా, జజూ ఎ. రామకృష్ణ, కోర్టు లైజన్ అధికారులు K. శ్రీకాంత్, SI, K. శ్రీనివాస్, HC, D. నాగేశ్వరరావు, HC సహకరించారు. ప్రసూక్యూషన్ కు సహకరించిన అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్

# మద్యం సేవించి న్యూసెన్స్.. స్వచ్ఛ భారత్ సేవలే శిక్ష..

**ఇద్దరు యువకులతో పాటు మరో వ్యక్తికి న్యాయస్థానం వినూత్న శిక్ష..**






నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3 :

మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. నాచారం అంబెడ్కర్ నగర్ లో మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన లడ్డ భాను (29), చిల్కా నగర్ కు చెందిన వంశీకృష్ణ (21), అభిషేక్ బిస్వాల్ (20) లను పోలీసులు కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి ముగ్గురికి రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో కమ్యూనిటీ సర్వీస్ చేయాలని శిక్ష విధించారు. మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించడం వ్యక్తిగత తప్పిదమే కాకుండా సమాజానికి అసౌకర్యం కలిగించే చర్య అని పోలీసులు పేర్కొన్నారు. నేరానికి కేవలం శిక్ష విధించడమే కాకుండా, సమాజ సేవ ద్వారా బాధ్యతను గుర్తు చేయాలనే ఉద్దేశంతో ఈ తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. యువత మద్యం, న్యూసెన్స్ కు దూరంగా ఉండి ప్రజా ప్రదేశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. స్వేచ్ఛతో పాటు సామాజిక బాధ్యత కూడా ప్రతి పౌరుడి కర్తవ్యమేననే సందేశాన్ని ఈ శిక్ష చాటుతోంది.

# వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి..

**నాచారం పోలీస్‌స్టేషన్‌లో శాంతి సమావేశం..**

**నిబంధనలు పాటించాలని మండపాల నిర్వాహకులకు పోలీసుల సూచన..**

నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:



వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా గురువారం నాచారం పోలీస్ స్టేషన్ లో శాంతి సమావేశం నిర్వహించారు. డీఐ మాన్సింగ్ , ఎస్ఐ లు ప్రభాకర్‌రెడ్డి, గోవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వినాయక మండపాల నిర్వాహకులతో పలు అంశాలపై చర్చించారు. మండపాల ఏర్పాటులో పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. పండుగ సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు, వైరింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. పండుగను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు.

# బి-కేటగిరీ ఇంజినీరింగ్ సీట్ల అక్రమ రేటిఫికేషన్ రద్దు చేయాలి: గడ్డం ప్రవీణ్ కుమార్..

**అక్రమ అడ్మిషన్లపై సమగ్ర విచారణ జరపాలి: తెలంగాణ స్టూడెంట్స్ యూనిట్..**

తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:






తెలంగాణ లోని ప్రైవేట్ అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి బీ-కేటగిరీ (మేనేజ్‌మెంట్ కోటా) సీట్ల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ అడ్మిషన్ల రేటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ యూనిట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీజీసిహెచ్ఈ) కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గడ్డం ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన జివో నం. 74, 75, జీవో నం. 49, అలాగే 24-06-2026న టీజీసిహెచ్ఈ జారీ చేసిన బీ-కేటగిరీ అడ్మిషన్ మార్గదర్శకాలను పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ఉల్లంఘిస్తున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. జెఈఈ మెయిన్, టీజీ ఈఏపిసిఈటి లో ప్రతిభ కనబరిచిన పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా కేటాయించాల్సిన సీట్లను భారీ మొత్తాలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలపై అధికారులు తక్షణమే దర్యాప్తు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ జెఏసి పేరును ఉపయోగించుకొని కొన్ని కళాశాలల యాజమాన్యాలను బెదిరిస్తున్న వ్యక్తులపై కూడా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గడ్డం ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తీగల శివకుమార్, ప్రశాంత్, రామకృష్ణ, రమేష్ నాయక్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు

- దేశవ్యాప్తంగా జన్మాష్టమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకుంటారు
- శ్రీ కృష్ణాష్టమికి మరో పేరు జన్మాష్టమి

హైదరాబాద్ సెప్టెంబర్ 3 ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:

భగవంతుణ్ణి అన్నివేళల్లో కొలిచిన వారికి సుఖ సంతోషాలతో పాటు అనేక రకాలైన లాభాలు కలుగుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ లో ఒ మంకమ్మతోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ పూజలకు ప్రజలందరూ వారి కుటుంబాలతో కలిసి హాజరైతారని ప్రధానంగా ఆధ్యాత్మికవేత్తలు హాజరై ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందిస్తారని గుర్తు



చేశారు. తెల్లవారుజామున విశేష అభిషేకాలు, అలంకరణ మరియు ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తారని వారు చెప్పారు. సాయంత్రం యువకులతో ప్రధాన ఘట్టమైన ఉట్టికొట్టే కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహిస్తారని మరియు పిల్లలను ఆనందం పెంపొందిస్తారని వారు చెప్పారు. పిల్లల కోసం శ్రీకృష్ణుని వేషధారణంగా పోటీలు భక్తి సంగీతం ఏర్పాటు చేస్తారని వారు గుర్తు చేశారువేడుకలు పురస్కరించుకొని బాలకృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైన పాలమీగడ, వెన్న పెరుగును ప్రత్యేకంగా సమర్పిస్తారని వారు చెప్పారు. ద్వాపర యుగంలో మధురానగరంలో కంసుడి ఖారాగారంలో దేవకి వసుదేవన అష్టమ గర్భంగా శ్రీకృష్ణడు జన్మించాడని, శ్రావణమాసం బహుళపక్ష అస్తమతితిధి రోహిణి నక్షత్రం కలయికలో అర్ధరాత్రి వేళ లోక కళ్యాణం కోసం స్వామివారి భూమిపై అవతరించారని చెప్పారు. స్వామివారికి నైవేద్యంగా అటుకుల ప్రసాదం శనగపప్పు వడలు సమర్పిస్తారని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు ప్రధానంగా శ్రీ కృష్ణ మహాత్యం, శ్రీకృష్ణ లీలలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్,

# ఉత్పత్తి కన్నా ఉద్యోగుల భద్రతే ప్రధానం.

- ప్రమాద రహిత సింగరేణి కోసం అన్ని రకాల చర్యలు.
- రక్షణ పెంపుదలకు ఆధునిక సాంకేతికత వినియోగం.
- 50వ త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశంలో సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి.
- పాల్గొన్న డీజీఎంఎస్ అధికారులు, సింగరేణి అధికారుల, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు, యాజమాన్య ప్రతినిధులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కన్నా ఉద్యోగుల భద్రతకే అధిక ప్రాధాన్యత ఇస్తామని, ప్రమాదరహిత సింగరేణి కోసం తగు చర్యలు తీసుకుంటామని, కార్మిక సంఘాల వారు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకుంటామని సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన 50వ త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారులు, సింగరేణి అధికారుల సంఘం, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, యాజమాన్య ప్రతినిధులు సింగరేణి గనుల్లో రక్షణ చర్యల పైన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏ విధంగా అమలు అవుతున్నాయి, జరిగిన పొరపాట్లు మళ్లీ జరుగుతున్నాయా? ప్రమాద రహిత మైనింగ్ కొరకు అందుబాటులో ఉన్న



ఆధునిక టెక్నాలజీ ఏమిటి? అనే అంశాల పైన పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు వెల్లడించిన సూచనలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ డాక్టర్ సగేష్ కుమార్ మాట్లాడుతూ సమావేశంలో కార్మిక సంఘాలు ఎన్నో విలువైన సూచనలు చేశారని, రక్షణ పై సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలు నిబద్ధతతో పనిచేయడం సంతోషకరమన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది ప్రాణాపాయ ప్రమాదాల సంఖ్య బాగా తగ్గటం అభినందనీయమన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో సింగరేణి ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు కూడా ఒకే చోట బయోమెట్రిక్ విధానంలో హాజరును నమోదు చేసే పద్ధతిని వెంటనే అమలు చేయాలని సూచించారు. సింగరేణి ఉద్యోగుల రక్షణ పెంపుదలలో తగిన శిక్షణ ఇవ్వడానికి తాము ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామని వెల్లడించారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ గుర్తింపు కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, కార్యదర్శి రాజ్ కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ నరసింహా రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు పాల్గొన్నారు, వీరితో పాటు వివిధ ఏరియాల నుంచి హాజరైన ప్రతినిధులు సింగరేణి వ్యాప్తంగా రక్షణ పెంపుదలకు, ఆరోగ్య వైద్య సేవలు పెంపుదలకు పలు సూచనలు చేశారు. తమ గనుల్లో గల పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది కొరతను తగ్గించాలని, ఆధునిక వైద్య సేవలు అందించాలని, కాంట్రాక్టు కార్మికులకు కూడా తగిన శిక్షణ ఇప్పించాలని, నాణ్యమైన బూట్లు సరఫరా చేయాలని, గనుల్లో అవసరమైన సూపర్ వైజర్లు, సిబ్బంది మరియు అధికారులను నియమించాలని, స్పేర్ పార్ట్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. దీనిపై యాజమాన్యం తరఫున తగు చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హామీ ప్రకటించారు. సమావేశానికి జనరల్ మేనేజర్ (సేఫ్టీ) సాయిబాబు స్వాగతం పలికారు. ముందుగా ఇటీవలి ప్రమాదాలలో మృతి చెందిన కార్మికులకు సమావేశం సంతాపం తెలిపింది. అనంతరం గత ఏడాది త్రైపాక్షిక సమావేశంలో తీసుకున్న నిర్ణయాల పైన చర్చించారు. సుహృద్భావ వాతావరణంలో సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో సంస్థ ఛైర్మన్ తో పాటు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్య నారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎమ్. తిరుమల రావు, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పోరేట్ జనరల్ మేనేజర్లు మరియు డీజీఎంఎస్ నుంచి డైరెక్టర్స్ ఆఫ్ మైన్ సేఫ్టీ డాక్టర్ సగేష్ కుమార్, డాక్టర్ ఐ. సత్యనారాయణ, రాజ్ కుమార్, కె మహేశ్వరరెడ్డి, పంకజ్ కుమార్ జైన్, డిప్యూటీ డైరెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ రాహుల్ గాంధీ ని దళిత వ్యతిరేకి అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు.

- జగ్గారెడ్డి

హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
ఈ మధ్య బీజేపీ పార్టీ రాహుల్ గాంధీని దళిత వ్యతిరేకి అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు అని జగ్గారెడ్డి తెలిపారు. ఉత్తరాఖండ్ లో సభలో ఖఊఎఎ మల్లిఖార్జున ఖర్గే పాల్గొన్నారు... ఆ తరవాత బీజేపీ అనుబంధ నాయకులు సభ ప్రాంగణం ను క్లీన్ చేసారనిఇలాంటివి చేయకూడదు అని బీజేపీ,బీజేపీ అనుబంధ సంస్థ లకు సూచన. చేశారు. ఖర్గే రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు,దళిత నాయకుడు నీ ఆయన్ని అవమానించడం కరెక్ట్ కాదు అని అన్నారు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ ప్రశ్నించారనిఈ కామెంట్ ను కావాలనే బీజేపీ తప్పుగా ప్రచారం చేస్తున్నార ని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీకి బాస్ రాహుల్ గాంధీ. ఆయన ఆ కుటుంబానికి ఆ అహంకారం లేదు. అహంకారం తో ఉన్న బీజేపీ పార్టీ ఎప్పుడూ వీరికి వ్యతిరేకంగా మాట్లాడతారు,పని చేస్తారు.
గాడ్సే పాలసీని బీజేపీ అనుకరిస్తుందని విమర్శించారు ూఎ,ర్ అనే భావన రాహుల్ గాంధీ కుటుంబానికి లేదు. ఖర్గే



తో నడవాల్సిన సమయం లో ఆయన చేయి పట్టుకొని నడుస్తారు రాహుల్. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బంగారు లక్ష్మణ్ ను నియమించి... మళ్ళీ ఎలా దించేయాలి అని ఆలోచన చేసి దించేసిందనారు అలాంటి ఆలోచన రాహుల్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ కి లేద ని తెలంగాణ పి సి సి నాయకులు జగ్గారెడ్డి అన్నారు

# అధికారాన్ని అడ్డుపెట్టుకుని పొంగులేటి విచ్చలవిడి దోపిడీకి

- ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్

హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
శ్రీనివాస్ రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారనీ కల్వకుంట్ల కవిత పేరును వాడుతూ బిఆర్ఎస్ పార్టీపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు చేస్తున్నారనీ ధ్వజమెత్తారు అధికారాన్ని అడ్డుపెట్టుకుని పొంగులేటి విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతున్నారుహైదరాబాద్ చుట్టు పక్కల స్టోన్ క్రషర్ మాఫియా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని రియల్ ఎస్టేట్ మాఫియా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డివైట్ కాలర్ క్రిమినల్ గా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మారారనీ మండిపడ్డారు లిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏమైనా కవిత పార్టీలో చేరుతున్నారా...?అని లేక పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న కవిత కోవర్ట్ నా...?ప్రతి ఒక్కరికి ఉన్నట్లు అందరి కుటుంబాల్లో మంచి, చెడులు ఉంటాయికవిత బిఆర్ఎస్ నుంచి వెళ్ళిపోయి ఆమె పార్టీ ఆమె నడుపుకుంటున్నారనీ వ్యక్తం చేశారు బిఆర్ఎస్ పార్టీ ఆస్తులు బహిర్గతంలిఅని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన దోపిడీ ఆస్తులపై చర్చకు సిద్ధమా...?లిఅని ఎక్కడ చూసినా రాఘవ కంపెనీ నిర్మాణాలు కనిపిస్తున్నాయిలిరేవంత్ రెడ్డి,పొంగులేటి కాంగ్రెస్ పుట్టలో పాముల్లాంటి వారన్నారు లిరేవంత్ రెడ్డి అన్న దమ్ములు దోపిడీ చేస్తున్నారనీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు దోపిడీ చేస్తున్నారులిప్రభుత్వం సర్కస్ కంపెనీలా మారిందనీ ఆరోపించారు లిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాష్టీకం 22ఎలిఅని రెవిన్యూ మంత్రి చెప్పనిది మేము 22ఎ ఎత్తివేయమని జిల్లా కలెక్టర్లు అంటున్నారులికాంగ్రెస్ వాళ్ళ దోపిడీని,మాఫియాను తప్పించడానికి కొత్తగా దొరికిన అస్త్రం కల్వకుంట్ల కవితలిఅని పేర్కొన్నారు కొండా సుస్మిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటికీ ఉందామీరు ఏమైనా కవిత పార్టీలో జాయిన్ అవుతారా లేక కవిత పార్టీని మెర్జ్ చేసుకుంటారాకొండా సురేఖ అంశం పాలనకు సంబంధించినదన్నారు కొండా సురేఖ,సుస్మిత మాట్లాడుతున్న అంశాలు ప్రజల వ్యవహారంలిఅని కొండా సుస్మిత రేవంత్ రెడ్డి సన్నిహితుడు రోహిన్ రెడ్డిపై ఆరోపణలు చేశారనీ సీఎం రేవంత్ రెడ్డి పైన ఎందుకు చర్యలు తీసుకోరని కొండా సురేఖ అంటున్నారుకొండా సురేఖ రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి బంగారు రాఖీ కట్టిందనీ గుర్తు చేశారు కొండా సురేఖ కుమార్తె తప్పు చేస్తే కొండా సురేఖకు శిక్ష వేశారనీ రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ దగ్గర సీఎం పదవి కొనుక్కున్నారా...?లిఅని ఏఐసీసీ నుంచి రేవంత్ రెడ్డి ఫ్రాంఛైజీ తెచ్చుకున్నారారేవంత్ రెడ్డి పదేళ్లు నేనే సీఎం అంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనీ స్పష్టం చేశారు చిన్నారెడ్డి కరుడు కట్టిన తెలంగాణ వాది,కాంగ్రెస్ వాదిలిరేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి,బీసీ ద్రోహిలిఅని తెలిపారు సంగారెడ్డిలో జగ్గారెడ్డి పోటీ చేయాలో వద్దో ఏఐసీసీ డిసైడ్ చేస్తుందని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి పరకాలలో రేవూరి ప్రకాష్ రెడ్డికి టిక్కెట్ ఎట్లా డిసైడ్ చేస్తారుకాళేశ్వరం గొప్పది అని సీఎం రేవంత్ రెడ్డి మామ చెప్పారనీ గుర్తు చేశారు కత్తి వెంకటస్వామికి షోకాజ్ నోటీసులు ఇచ్చారుకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఎందుకు షోకాజ్ నోటీసులు ఇవ్వలేదనీ విమర్శించారు 50 కోట్లతో రేవంత్ రెడ్డి పీసీసీ పదవి కొనుక్కున్నారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారుకోమటిరెడ్డి బ్రదర్స్,రోహిన్ రెడ్డి రేవంత్ రెడ్డికి తస్మదీయులా...?రిటైర్డ్ ఉద్యోగి భట్టిపై ఫిర్యాదులు చేసిందనీ రోహిన్ రెడ్డి తుపాకులపై చర్యలు ఎందుకు లేవు...?రోహిన్ రెడ్డిపై క్రమశిక్షణ కమిటీ ఎందుకు రిపోర్ట్ పంపలేదురేవంత్ రెడ్డి అనేక సార్లు సొల్లు మాటలు మాట్లాడారనీ మండిపడ్డారు

# మల్లికార్జున్ ఖర్గే గారిని మా అగ్ర నేత రాహుల్ గాంధీ సోనియాగాంధీ ఎంతో గౌరవిస్తారు.

జగ్గారెడి
హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:



దళిత జాతీయ నాయకులు రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున్ ఖర్గే గారిని మా అగ్ర నేత రాహుల్ గాంధీ సోనియాగాంధీ ఎంతో గౌరవిస్తారనీ పేర్కొన్నారు అదే తెలంగాణ కు చెందిన బీజేపీ మాజీ జాతీయ అధ్యక్షులు దళిత నాయకులు బంగారు లక్ష్మణ్ గారిని బీజేపీ అత్యంత అవమాన కరంగా పదవి నుంచి బహిష్కరించారనీ గుర్తు చేశారు బీజేపీ వారే దళిత నాయకుడిని జాతీయ అధ్యక్షులుగా ఉండడం ఇష్టం లేక తెహల్కా లాంటి స్టింగ్ ఆపరేషన్ చేయించి లక్ష రూపాయల పార్టీ ఫండ్ తీసుకున్నారు అని అవమానించి పదవి నుంచి తొలగించారు..ఇదే కాంగ్రెస్ , బీజేపీ నాయకులకు ఉన్న తేడా...జగ్గారెడ్డి అన్నారు

# అక్రమ మోటార్లపై విజిలెన్స్ బృందం తనిఖీలు

## ఎదర్మారెడ్డి కాలనీలో 8 అక్రమ మోటార్లు స్వాధీనం

హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
జలమండలి విజిలెన్స్ బృందం గురువారం ఉదయం దర్మారెడ్డి కాలనీ, కేపీహెచ్‌బీలో అక్రమ మోటార్లపై తనిఖీలు నిర్వహించింది. బాలాజీనగర్ వార్డు, డివిజన్--22, కూకట్‌పల్లి జోన్ పరిధిలో ఉదయం నిర్వహించిన ఈ తనిఖీల్లో మొత్తం 8 అక్రమ మోటార్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నీటి సరఫరా సమయంలో పైపులైన్లకు మోటార్లు అమర్చి నీటిని తోడటం వల్ల ఇతర వినియోగదారులకు తగినంత నీరు అందకపోవడంతో పాటు సరఫరా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం




పడుతుందని జలమండలి తెలిపింది. అక్రమంగా మోటార్లు వినియోగించే వారిపై తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# చలో హైదరాబాద్ విజయవంతం చేయండి..

## 10న జరిగే సభను విజయవంతం చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ముందు ప్రభుత్వ ఉద్యోగుల ధర్నా..

హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
చలో హైదరాబాద్ ఆందోళన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగులు అందరూ విజయవంతం చేయాలని



టి జి ఈ జేఏసీ కన్వీనర్ గండూరి వెంకట్, టి జి ఓ సెక్రటరీ నిరంజన్ రెడ్డి,భీమ్ సింగ్ కోశాధికారి కోశాధికారి హైదరాబాద్ సిటీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగులను సమాయత్తం చేసి జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు గురువారం ఆందోళన కార్యక్రమంలో భాగంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఉద్యోగులు అందరూ ధర్నా చేపట్టారు. ప్రధానంగా ఉద్యోగుల హక్కుల సాధన కోసం మెరుగైన ఫిట్మెంట్ రెండో పి ఆర్ సి ఆర్ డి ఏ లు పెన్షన్ బకాయిలు చెల్లించాలని డిమాండ్లతో ఉద్యోగులు ఈ ఆందోళనకు శ్రీకారం చుట్టారు. ఈ ఆందోళనలో...ఎక్సైజ్ ఫోరం అధ్యక్షుడు ఎం జ్ఞానేశ్వర్, ఎక్సైజ్ హెచ్ ఓ డి అధ్యక్షుడు టీ.తిరుపతి నాయక్, నగర శాఖ కార్యదర్శి విజయ్ కుమార్, ఎం రాజేంద్ర స్వామి, శ్రీకాంత్ గౌడ్, కె విజయ, సరిత, మహేందర్ రావు పటేల్ మీడియా ఇంచార్జ్ టి జి జేఏసీ హైదరాబాద్ సిటీ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఐపిపిబి ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ల పంపిణీ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇంటర్న్షిప్ పూర్తి చేసిన గాయత్రి విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐ పిపిబి మేనేజర్ రాజేష్ గారు కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ఐపిపిబి మేనేజర్ శ్రీనివాస్ పోస్ట్




ఉమెన్ అనూష పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఇంటర్న్షిప్ ద్వారా పొందిన జ్ఞానం అనుభవాన్ని భవిష్యత్తులో విద్యార్థులు తమకేరిర్ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఐపిపిబి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధమైనటువంటి ఇంటర్న్షిప్ కార్యక్రమాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి తోడ్పడుతాయని తెలిపారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
ఖమ్మం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రీకృష్ణ జన్మాష్టమి అనేది భగవాన్ శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే ప్రత్యేకమైన పండుగ. సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాఠశాలకు సెలవు దినం కావడంతో, శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఒక రోజు ముందుగానే జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రీకృష్ణుని జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమైనదని, ధర్మాన్ని కాపాడటం, సత్యం కోసం నిలబడటం, ప్రేమ, స్నేహం, కరుణ, జ్ఞానం వంటి సద్గుణాలను శ్రీకృష్ణుని జీవితం నుంచి ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని నిర్వాహకులు తెలిపారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారులతో శ్రీకృష్ణ లీలలను



ప్రదర్శించడంతో పాటు సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు కూడా హాజరై చిన్నారులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రావూరి నివేదిత మాట్లాడుతూ, శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణతో పాటు శ్రీకృష్ణ లీలలు మరియు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో ఆనందంతో పాటు ఐకమత్యం, సహకారం, స్నేహభావం, పరస్పర సహకారం వంటి మంచి విలువలు పెంపొందుతాయని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్య ప్రతినిధి మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చైతన్య మాధవ్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ సహకారం అందించారు.

# ఎలిఫాంట్ ఎన్క్లేవ్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

▶నాగారం డివిజన్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం: భూమయ్య యాదవ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి గ్రామం ఎలిఫాంట్ ఎన్క్లేవ్ కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను గురువారం ఘనంగా ప్రారంభించారు. ప్రజాపాలనలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రత్యేక సహకారంతో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లసాని భూమయ్య యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగారం డివిజన్‌ను మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, కాలనీల్లో మౌలిక



వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. చాలాకాలంగా ఉన్న రహదారి సమస్య తీరడంతో ఎలిఫాంట్ ఎన్క్లేవ్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని



నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎలిఫాంట్ ఎన్క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీ మాజీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు లగడపాటి రమేశ్ చంద్ జన్మదిన వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
లగడపాటి రమేష్ చంద్ జన్మదిన సందర్భంగా శ్రీనగర్ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ, సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, సర్పంచ్ బానోతు. రాణి, ఉప సర్పంచ్ కేశవరావు, సిపిఐ మండల సెక్రెటరీ డిటి లక్ష్మీపతి, ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ భాష, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు, సింగరేణి డివైజియం కలవల చంద్రశేఖర రావు, రామచంద్ర కళాశాల విశ్రాంత ఆచార్యులు ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడుతూ



సామాజిక సేవా కార్యక్రమాల్లో లగడపాటి ముందుంటాడని నేటి యువతకు లగడపాటి ఆదర్శమని ముఖ్యంగా కరోనా కష్ట సమయంలో ఎంతో మందిని ఆదుకున్నాడని,ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకొని మౌలిక సౌకర్యాలు కల్పించి అభివృద్ధి దిశగా నడిపించారని పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం నూతన వస్త్రాలను అందించడం అభినందనీయమని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను పంపిణీ చేయడం మంచి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూసివేసిన యూటర్న్‌ను తిరిగి తెరవాలి: ట్రాఫిక్ డీసీపీకి వినతి

▶యూటర్న్ మూసివేతతో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు..

▶స్థలాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని డీసీపీ హామీ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
నాగారం డివిజన్ పరిధిలో మూసివేసిన యూటర్న్‌ను తిరిగి తెరవాలని కోరుతూ నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి గురువారం మల్కాజిగిరి



ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.యూటర్న్ మూసివేయడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రయాణికుల సౌకర్యం, ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా యూటర్న్‌ను తిరిగి తెరవాలని వారు డీసీపీని కోరారు. ఈ విషయంపై డీసీపీ రాహుల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించిన అనంతరం యూటర్న్‌ను తిరిగి తెరవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గనపురం కొండల్ రెడ్డి, గూడూరు కృష్ణ గౌడ్, సెరినిటీ స్కూల్ ప్రిన్సిపల్ నోముల జంగి రెడ్డి, సుబ్బారావు, దాసోహం నర్సింగ్ రావు, దాసరి రాంరెడ్డి, పంగా సంతోష్, బుల్లబోయిన ప్రవీణ్ యాదవ్, మామిళ్ల శేఖర్ యాదవ్, షేక్ గౌస్, కిష్టాన్నగారి రవి, మహమ్మద్ తాలీం, సత్యం గౌడ్, మిదాల సతీష్, మనోహర్ చెల్లా, సింహాపురి కాలనీ అధ్యక్షుడు మహేష్‌తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మక్తల్ మండల కేంద్రంలో.ఘనంగా జిల్లా స్థాయి. సైక్లింగ్. పోటీలు...

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి.



విజయకాంతరావు ఆదేశాల మేరకు, నారాయణపేట్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాస్థాయి 5 కి.మీ.మౌంటెన్ (అడవి)లో తొక్కు సైకిల్ పోటీలను సెప్టెంబర్ 3 న మక్తల్ కొత్త గార్లపల్లి రైల్వే బ్రిడ్జి కుడి ప్రక్కన గల మట్టి రోడ్డులో సైకిల్ పోటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు . వారు మాట్లాడుతూ క్రీడా ప్రతిభను కనబరిచిన వారిని ఎంపిక చేసి , ఈనెల 5, 6 తేదీలలో భూమ్ ఫారెస్ట్ పార్క్ శామీర్ పేట మేడ్చల్ మల్కాజిగిరి హైదరాబాదులో జరుగు రాష్ట్ర స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలకు పంపుతామని, బాల బాలికలు, యువతీ, యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వలన అనేక లాభాలు కలవని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల కొరకు, పై చదువుల కొరకు సైకిల్ సర్టిఫికెట్స్ చాలా ఉపయోగపడుతాయిని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైకిలింగ్ చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్, అడ్వకేట్ సూర్యప్రకాష్, సిద్ధి లింగయ్య, నిర్వహణ కార్యదర్శులు పిడి, పిఈటిలు రేణుక, అవంతి, వి. స్వప్న, బాలమణి, త్రివేణి, నీలి యాదగిరి , పరశురాం, అనూష, నరేష్, రమేష్, గోపి, కృష్ణ, తల్లిదండ్రులు, 186 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కె2 పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:



స్థానిక భజన మందిరం సమీపంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు ఉత్సాహంగా ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకోగా, విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ రామారావు, మధు, ఇంచార్జులు స్రవంతి, రేణుకతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీ చైతన్య సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం వీరన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ది . 03-09-2026 గురువారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 26 వ వార్డు పెద్దతండా కి చెందిన మూడ్ రవి సుశీల దంపతుల కుమారుడు అశోక్ వివాహం లోకేశ్వరి తో జరగగా వెళ్లి నూతన వధూవరులను నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో కలిసుండాలని మనసారా దీవించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు అక్కినేపల్లి దేవయ్యా చారీ పాల్గొన్నారు.

## జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ.మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్



పాఠశాలలో గురువారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భీమ్ రెడ్డి కృష్ణాష్టమి విశిష్టతను తెలియజేస్తూ ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు కృష్ణుడు,గోపికల వేషాధారణతో నృత్యాలు చేసి అందరిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సిద్రాశీ,మహేష్ గౌడ్,అరుణ,రాధిక, ప్రభావతి,నర్మద,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మాగనూరు మండల బిజేవైయం అధ్యక్షులుగా బాశీగి అశోక్ ..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం కొత్తపల్లి గ్రామం.బీజేవైఎం మండల అధ్యక్షులు బంగి అశోక్.ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో బీజేవైఎం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఏం శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా లోకపల్లి



సురేష్ భాను శంకర్, ప్రధాన కార్యదర్శిగా కరిమిని శ్రీకాంత్ గుడి గుడి గణేష్, సభ్యులుగా అశోక్, అనిల్, శివ ఆనంద్, మరియు మాగనూరు మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి కే తిమ్మప్ప, సీనియర్ నాయకులు సోమప్ప గౌడ్, లోకపల్లి హనుమంతు, డాక్టర్ కృష్ణయ్య, అంజప్ప గౌడ డాక్టర్ ఆంజనేయులు, మారెప్ప మల్లప్ప గౌడ చంద్రశేఖర్ పార్టీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపునకు ప్రతిజ్ఞా స్వీకార కార్యక్రమం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
కొత్తగూడెం-1 శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతిజ్ఞా స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం వీరన్న విద్యార్థులను ఉద్దేశించి నాయకత్వ లక్షణాలు, బాధ్యత, క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం, నిజాయితీ ప్రాముఖ్యతను వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్యాణి మాట్లాడుతూ విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో డీన్, పీపీటీ, ప్రాథమిక విభాగం ఇన్‌చార్జ్, పరిపాలన అధికారి, ప్రవీణ్ పాల్గొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపునకు కార్యక్రమం దోహదపడింది.



వార్తను మరింత స్థానికంగా మలచండి
శీర్షికను మరింత ఆకర్షణీయంగా మార్చండి

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం సెప్టెంబర్ట్ 04, 2026
www.trinetnews.com

# ఎల్కతుర్తి నూతన సీఐ కొండ్రు శ్రీనివాస్‌కు ఎమ్మార్పీఎస్ శుభాకాంక్షలు

**•ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ**



**ఎల్కతుర్తి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండ్రు శ్రీనివాస్‌ను ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని గ్రామాల ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా విని, చట్టపరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు, చిన్నారుల భద్రత, యువతలో మాదకద్రవ్యాల వినియోగం అరికట్టడం, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలి
నూతన సీఐ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అడ్డూరి అనిల్ మాదిగ కోరారు. ప్రజలు--పోలీసుల మధ్య సత్సంబంధాలు బలోపేతం చేసి, పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా సేవలందించాలని ఆకాంక్షించారు. అనిల్ మాదిగ మాట్లాడుతూ సీఐ కొండ్రు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడి, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా న్యాయం, రక్షణ లభించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖకు ఎమ్మార్పీఎస్ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కొయ్యడ రాజేందర్ మాదిగ, అధికార ప్రతినిధి మారుపాక మధుకర్ మాదిగ, సీనియర్ నాయకులు అంబాల రవీందర్ మాదిగ, మేకల రవీందర్ మాదిగ, అంబాల సంపత్ మాదిగ, పోగుల రమేష్ మాదిగ, జూపాక సదానందం మాదిగ, మండల నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, అడ్డూరి ప్రశాంత్ మాదిగ, కోతులనడుమ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల అనిల్ మాదిగ, గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నమిండ్ల నరేష్ మాదిగ, ఎంఎస్పీ గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంద అనిల్ మాదిగతో పాటు నాయకులు, ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**•వేడుకల్లో అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:** దిల్‌సుఖ్‌నగర్‌లోని ఎస్ఎస్ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో అలరించారు. ఉపాధ్యాయులు చిన్నారులకు కృష్ణుడి జీవిత విశేషాలు, జన్మాష్టమి ప్రాముఖ్యతను వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
విద్యార్థుల ఆటపాటలు, నృత్య ప్రదర్శనలు, కృష్ణుడి లీలలను ప్రతిబింబించే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపాల్ రాధ చిన్నారులకు విద్యార్థులకు జన్మాష్టమి విశిష్టతను వివరించి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని సూచించారు. వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు చంద్రశేఖర్, వర్ధన్ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# డిజిటల్ సర్వేకు రైతులు సహకరించాలి : వేల్పుల బాబురావు.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న వానాకాలం 2026 పంటల నమోదు (డిజిటల్ క్రాప్ సర్వే) కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు పరిశీలించారు. డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లు వానాకాలం పంటల నమోదును సర్వే నెంబర్ల వారీగా జాగ్రత్తగా నమోదు చేయాలని వరి, ప్రత్తి, మిర్చి, ఆయిల్ పామ్, కూరగాయలు, కంది తదితర పంటల యొక్క రకాలను, సాగు విస్తీర్ణం,సాగునీటి వనరు,పంట నాటు వేసిన తేదీని జాగ్రత్తగా నమోదు చేయాలని పంట ఫోటోను అప్లోడ్ చేయాలని కోరారు. డిజిటల్ క్రాప్ సర్వే నందు నమోదు చేసిన పంటలను కొనుగోలు ఏజెన్సీలకు పంపటం జరుగుతుందనీ కావున రైతు సోదరులందరూ ఈ డిజిటల్ క్రాప్ సర్వే పంటల నమోదుకు వాలంటీర్లకు, వ్యవసాయ సిబ్బందికి సహకరించాలని కోరారు. అదే విధంగా క్వింటాలుకు రూపాయలు 500 వరి సన్న ధాన్యం బోనస్ కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 7 సన్నరకాలను సాగు చేసిన రైతులు తప్పనిసరిగా వరి విత్తనాలు కొన్న డీలర్ల వద్ద పంటను సీడ్ సేల్స్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, పట్టా లేని నాన్ డిఎస్ రైతులు, సొంత విత్తనాలను సాగు చేసుకుంటున్న రైతులు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. సెప్టెంబర్ 10 వ తారీకు చివరి తేదీ కావున రైతులు త్వరపడాలని కోరారు పినపాక మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక ఏఈఓ లతో కలిసి ఈ. బయ్యారం,పాత రెడ్డిపాలెం, జగ్గారం, టీ కొత్తగూడెం గ్రామాల్లో గల ఎరువుల దుకాణాలను పరిశీలించారు. యూరియా,డిఏపి, కాంప్లెక్స్, తదితర ఎరువుల నిల్వలను, స్టాకు రిజిస్టర్ లను పరిశీలించారు కేంద్ర ఎరువులు యాప్ నందు వివిధ ఎరువుల బుకింగ్ లను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు ఎరువుల పంపిణీలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అగ్రిస్టాక్ పోర్టల్ నందు ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొనటువంటి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరగా చేయాలనీ మండల వ్యవసాయ అధికారి స్థానిక ఏఈఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ. వెంకటేశ్వర్లు, ఏఈవోలు ఎం నాగేశ్వరరావు, టీ లలిత కుమారి, జానంపేట, సీతారాంపురం, చెగర్శల డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లు వజ్జా రమేష్ , కారం రమేష్, లక్కి నితీష్ , రైతులు వీరభద్రరాజు, వీరకృష్ణ, రవి కుమార్, రైతులు పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, డి.ఎ.ఓ. రమేష్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026లో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ క్రమంలో మార్కింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్.--2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు






**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:** అమంగల్ పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, అత్యంత ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి శ్రీకృష్ణుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని నిర్వహించిన క్యాట్‌వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల అందమైన వేషధారణలు, వారి చక్కటి నడకలు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. క్యాట్‌వాక్ అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటోలు దిగారు. అనంతరం శ్రీకృష్ణుడి బాల్య లీలలను గుర్తు చేసే విధంగా నిర్వహించిన ఉట్టి కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. చిన్నారులు ఎంతో ఆసక్తితో, ఆనందంతో ఉట్టి కార్యక్రమంలో పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు.
ఈ కార్యక్రమంలో 117 మంది విద్యార్థులు కృష్ణుల, గోపిక, రాధా వేశాధారణలో ఉత్సాహంగా పాల్గొనగా, వారి తల్లిదండ్రులు కూడా కార్యక్రమానికి హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. పాఠశాల ప్రాంగణం చిన్నారుల కృష్ణ, రాధ, గోపికల వేషధారణలతో కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చుక్క అల్లాజీ గౌడ్. మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతను చిన్నారులకు తెలియజేయడంతో పాటు, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.
పాఠశాల కరస్పాండెంట్ చుక్క సావిత్రి. మాట్లాడుతూ, విద్యతో పాటు విద్యార్థులలో సాంస్కృతిక విలువలను పెంపొందించడం పాఠశాల ప్రధాన లక్ష్యాలలో ఒకటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాంలో ఉపాధ్యాయులు చెన్నయ్య, హైమావతి, శ్రీజన్య, లక్ష్మి, అలేఖ్య, జ్యోతి, వీరమణి, రాజేశ్వరి, స్వప్న, మమత, నందిని, నవ్య, భరత్,శ్రీశైలం తదితరులు పాల్గోన్నారు

# 1000 రోజులు గడిచినా హామీల అమలు ఏది?

**•సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలతో రైతులతో కలిసి కందుకూరులో బీఆర్ఎస్ నిరసన**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:** మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి ఆదేశానుసారం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 100 రోజుల హామీల కార్డులను ప్రజలకు పంపిణీ చేస్తూ, హామీల అమలు పరిస్థితిపై ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తయిన నేపథ్యంలో ఆయా హామీల అమలు పరిస్థితిపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని కోరారు.
“100 రోజుల్లో హామీల అమలు చేస్తామని చెప్పి.. 1000 రోజులు పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాలి. రైతులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుంది” అని నాయకులు పేర్కొన్నారు.
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని, రైతులు మరియు ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.
ఈ నిరసన కార్యక్రమం కందుకూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మన్నె జయేందర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.
కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి, సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి,సదానంద గౌడ్, సామ ప్రతాపరెడ్డి, కాకి దశరథ్, లచ్చా నాయక్, మహిళా అధ్యక్షురాలు ఇందిరా దేవేందర్, జయమ్మ, తాళ్ల కార్తీక్, దీక్షిత్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మీ నర్సింహా రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవరాశెట్టి చంద్రశేఖర్, మహేశ్వరం మండల అధ్యక్షుడు రాజు నాయక్, అంబయ్య యాదవ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# రైతన్నను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం: పగడాల సతీష్ రెడ్డి.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించి రైతులను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ మండల నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించిందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.
పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, ఎరువులు, విత్తనాల ధరలు రైతులపై తీవ్ర భారం మోపుతున్నాయని, రైతుబంధును రైతుభరోసాగా మార్చి నిర్వీర్యం చేశారని, రైతుభరోసా, రుణమాఫీ, వరి బోనస్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అట్టర్ ఫ్లాప్ అని, రానున్న ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బందగి మృతి పట్ల ఎమ్మెల్యే బాలునాయక్ సంతాపం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:** నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఎండి మైనోద్దీన్ కుమారుడు బందగి బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని,దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని బందగి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ బందగి మృతి పట్ల దిగ్భ్రాంతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు బందగి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటయ్య, దేవరకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మారుపాకుల సురేష్ గౌడ్, చందంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారెడ్డి,డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మైనంపల్లి సర్పంచ్ రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొని బందగి మృతికి సంతాపం తెలిపారు.

# బందగీ మృతి బాధాకరం:-మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:** నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు ఎండీ మైనోద్దీన్ కుమారుడు బందగీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం కందుకూరు గ్రామంలో బందగీ మృతదేహానికి రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర దిగ్భ్రాంతి,సంతాపం వ్యక్తం చేశారు. అనుకోని రీతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడిని కోల్పోవడం ఎంతో విషాదకరమని అన్నారు. బందగీ మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బందగీ ఆత్మకు శాంతి చేకూరాలని,మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,ఎర్రగుంటపల్లి సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,ఉప్పుగంటి అంజల్ రావు, పేట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి గంటలో అమ్మకాలు...
# నాలుగో రోజూ తప్పని నష్టాలు

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, చమురు ధరల పెరుగుదల ప్రభావం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాలను చవిచూశాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, చమురు ధరలు పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలకు ఆఖర్లో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా షేర్లు దాదాపు 2 శాతం మేర కుంగాయి. దీంతో నాలుగో రోజూ సూచీలకు నష్టాలు తప్పలేదు.

సెన్సెక్స్ ఉదయం 76,724.95 (క్రితం ముగింపు 76,570.35) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడిన సూచీ.. ఆఖరి గంటలో మాత్రం అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంది. ఇంట్రాడేలో 76,152.86 వద్ద కనిష్టాన్ని తాకగా.. చివరికి 417.49 పాయింట్లు పతనమై 76,152.86 వద్ద స్థిరపడింది.


సెన్సెక్స్: 76,152.86 । -417.49 (-0.54%)
నిఫ్టీ: 23,873.45 । -41.00 (-0.17%)



**సెన్సెక్స్**
76,152.86
-417.49 (-0.54%)




**నిఫ్టీ**
23,873.45
-41.00 (-0.17%)




### సెన్సెక్స్ 30లో టాప్ గెయినర్స్ & లూసర్స్

**లాభపడిన షేర్లు**

| షేర్ | ముగింపు (₹) | మార్పు (%) |
|---|---|---|
| యాక్సిస్ బ్యాంక్ | 1,167.70 | +1.35 |
| అదానీ పోర్ట్స్ | 1,441.65 | +1.28 |
| ఏషియన్ పెయింట్స్ | 2,748.90 | +1.18 |
| హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ | 1,684.95 | +0.96 |
| భారతీ ఎయిర్‌టెల్ | 1,732.50 | +0.93 |
| బీఈఎల్ | 293.40 | +0.82 |

**నష్టపోయిన షేర్లు**

| షేర్ | ముగింపు (₹) | మార్పు (%) |
|---|---|---|
| టైటాన్ | 3,245.25 | -1.48 |
| ట్రెంట్ | 6,102.00 | -1.44 |
| ఐటీసీ | 413.80 | -1.37 |
| మహీంద్రా & మహీంద్రా | 2,812.20 | -1.29 |
| బజాజ్‌ఫిన్‌సర్వ్ | 1,897.55 | -1.23 |
| హెచ్‌సీఎల్ టెక్ | 1,619.40 | -1.18 |
| బజాజ్ ఆటో | 8,614.00 | -1.97 |
| టెక్ మహీంద్రా | 1,512.70 | -1.92 |

గమనిక: గణాంకాలు సూచీల ఆధారంగా

## ఏటీఎం ఉచిత లావాదేవీలపై ఎస్‌బీఐ కొత్త రూల్స్

**ఇతర బ్యాంకులఏటీఎంల్లో ఉచిత లావాదేవీలు 10 నుంచి 5కు తగ్గింపు**
**6వ లావాదేవీ నుంచి ఛార్జీలు వర్తింపు**




ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాశాలరీ ప్యాకేజీ ఖాతాదారులకు షాకిచ్చింది. ఎస్‌బీఐ డెబిట్ కార్డును ఉపయోగించి ఇతర బ్యాంకుల ఏటీఎంల నుంచి చేసుకునే ఉచిత నగదు ఉపసంహరణల పరిమితిని సవరించింది. దీన్ని 10 నుంచి 5కు తగ్గించింది. ఈ కొత్త నిబంధనలు అక్టోబర్ 1 నుంచే అమల్లోకి రానున్నాయి.

ప్రస్తుతం ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజీ ఖాతాదారులు ఇతర బ్యాంకుల ఏటీఎంలు, డిపాజిట్ కమ్ విత్‌డ్రా మెషిన్ల (ఏడీడబ్ల్యూఎం) ద్వారా నెలకు మొదటి 10 లావాదేవీలను ఉచితంగా పొందుతున్నారు. కానీ, అక్టోబర్ 1 నుంచి ఉచిత పరిమితి కేవలం 5 లావాదేవీలకే పరిమితం కానుంది. ఆ తర్వాత జరిపే ఆరో ట్రాన్సాక్షన్ నుంచి ఛార్జీలు వసూలు చేయనుంది. ఇది ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలకూ వర్తిస్తుందని ఎస్‌బీఐ పేర్కొంది.

అదనంగా చేసే ప్రతి ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్‌పై రూ.23 వసూలు చేయనుంది. దీనికి జీఎస్‌టీ అదనం. నాన్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లపై రూ.11౦ జీఎస్‌టీ ఛార్జీలు ఉండనున్నాయి. ఈ కొత్త నిబంధనలు కేవలం ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజీ ఖాతాదారులకు మాత్రమే. ఇతర ఎస్‌బీఐ ఖాతాదారులకు మాత్రం వర్తించదు. అదేవిధంగా ఎస్‌బీఐకి చెందిన సొంత ఏటీఎం/ఏడీడబ్ల్యూఎంలలో జరిపే డెబిట్ కార్డ్ లావాదేవీలపై ప్రస్తుత కొనసాగుతున్న పరిమితులు, ఛార్జీలే వర్తిస్తాయి. అందులో ఎలాంటి మార్పూ చేయలేదు.

## పేపాల్‌లో లేఆఫ్‌లు..
### భారీగా ఉద్యోగుల తొలగింపు




ప్రముఖ డిజిటల్ చెల్లింపుల సంస్థ పేపాల్ భారత్‌లో భారీగా ఉద్యోగులను తొలగించింది. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లోని కార్యాలయాల్లో పనిచేస్తున్న 600 మందికి ఉద్వాసన పలికినట్లు సమాచారం. భారత్‌లో ఈ సంస్థకు 6 వేల మందికిపైగా ఉద్యోగులు ఉండగా.. వారిలో దాదాపు 10శాతం కోత విధించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై భారత్‌లోని పేపాల్ సంస్థ అధికార ప్రతినిధి స్పందించారు. లేఆఫ్‌ల ప్రభావం 220 మందిపైనే పడినట్లు వివరణ ఇచ్చారు. సంస్థ కార్యకలాపాలను సరళీకరించడం, అమలు సామర్థ్యాన్ని మెరుగుపరచడం, దీర్ఘకాలిక వృద్ధిని నమోదు చేసే చర్యల్లో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లుగా ఓ జాతీయ మీడియా సంస్థకు తెలిపారు. టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఆపరేషన్స్, చెల్లింపులు, ఆర్థిక విభాగాల్లోని ఉద్యోగులపై ఈ లేఆఫ్‌ల ప్రభావం పడినట్లు తెలుస్తోంది.

**భారత్‌లో 220 మందిపై ప్రభావం ఉన్నట్లు సంస్థ వెల్లడి**
**చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో ఉద్యోగాల కోత**
**టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ విభాగాల్లో కోతలు**
**సంస్థ కార్యకలాపాల సరళీకరణలో భాగంగా చర్యలు**
**ఉద్యోగులకు ఔట్‌బోర్డింగ్, నెల జీతం అందించనున్నట్లు సమాచారం**
**ప్రపంచవ్యాప్తంగా పునర్వ్యవస్థీకరణలో**

మరోవైపు, తమకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే ఆగస్టు 31న కాన్ఫరెన్స్ కాల్ నిర్వహించి తొలగింపు విషయాన్ని చెప్పారంటూ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ తర్వాత వెంటనే కంపెనీ వ్యవస్థలకు తమ యాక్సెస్‌ను నిలిపివేశారని వాపోతున్నారు. కొందరికి నేరుగా ఈ-మెయిల్ ద్వారా తొలగింపు సమాచారం అందించారు. ఉద్యోగులకు ఔట్‌బోర్డింగ్ ప్రక్రియతోపాటు, నెల జీతాన్ని అందిస్తామని ఆ సంస్థ తెలిపినట్లు సమాచారం. పేపాల్ ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్న పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఈ ఉద్యోగాల కోత విధించినట్లు తెలుస్తోంది. 2025 డిసెంబరు నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థలో 23,800 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో దాదాపు 20 శాతం ఉద్యోగాలను దశల వారీగా తగ్గించే ప్రణాళిక ఉన్నట్లు గతంలో వార్తలు వచ్చాయి.

## బ్యాంకింగ్‌లో రూ.7.77 లక్షల కోట్ల మిగులు నిధులు

**రూ.12.01 లక్షల కోట్ల ఎఫ్‌సీఎన్ఆర్(బి) డిపాజిట్ల అండ**
**ద్రవ్యోల్బణానికి దారితీసే అవకాశం లేదు: ఆర్థికవేత్తలు**

దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యత (లిక్విడిటీ) అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం బ్యాంకుల్లో సుమారు రూ. 7.77 లక్షల కోట్ల మేర అదనపు నిధులు ఉన్నాయి. 2022 ఏప్రిల్‌లో రూ.7.93 లక్షల కోట్ల తర్వాత, దాదాపు నాలుగున్నరేళ్లలో ద్రవ్య లభ్యత ఈ స్థాయికి చేరడం ఇప్పుడే. ఆర్‌బీఐ ప్రవేశపెట్టిన ఎఫ్‌సీఎన్ఆర్(బి) డిపాజిట్ స్వాప్ సదుపాయం ద్వారా వచ్చిన విదేశీ కరెన్సీ ప్రవాహం దీనికి ప్రధాన కారణం. దీనికితోడు నెలాఖరున పింఛన్లు, జీతాల చెల్లింపుల కోసం ప్రభుత్వం చేసిన వ్యయాలూ తోడవడంతో బ్యాంకుల వద్ద నిధుల నిల్వలు పెరిగాయి. ఈ భారీ గణాంకాలు తాత్కాలికమేనని, ఈ పరిస్థితి ఎంతో కాలం కొనసాగే అవకాశం లేదని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**సమీప భవిష్యత్తులో ఇలా**

బ్యాంకింగ్ వ్యవస్థలో నేడు ఉన్న నిధుల ప్రవాహం రేపు ఉండకపోవచ్చు. రానున్న రోజుల్లో ముందస్తు పన్ను చెల్లింపులు ప్రారంభం కానున్నాయి. ఐపీఓల్లో పెట్టుబడుల కోసం మదుపర్ల బ్యాంకు ఖాతాల్లో తాత్కాలికంగా నిలుపుదల చేసే నిధులు, షేర్లు మంజూరవ్వగానే బ్యాంకుల నుంచి బయటకు వెళ్తాయి. దీనివల్ల ప్రస్తుత మిగులు క్రమంగా తగ్గిపోతుంది. విదేశీ కరెన్సీని భారీగా ఆకర్షించిన ఎఫ్‌సీఎన్ఆర్(బి) పథకం ఇప్పటికే ముగిసింది. కాబట్టి, కొత్తగా భారీగా నిధులు రావు. 'ప్రస్తుతం బ్యాంకుల రుణ వృద్ధి రేటు 17-18 శాతంగా ఉంది. ఇంత వేగంగా రుణాలు పెరుగుతున్నప్పుడు బ్యాంకులకే నగదు అవసరం ఎక్కువగా ఉంటుంది. ఈ భారీ గిరాకీ కారణంగానే, రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) నిర్వహించిన తాజా వీఆర్ఆర్ వేలంలో బ్యాంకుల నుంచి ఆశించిన స్పందన రాలేదు. ప్రస్తుత మిగులు నిధులు ఇప్పటికే వివిధ రుణాల కోసం కేటాయించినవే' అని కెనరా బ్యాంక్ గ్రూప్ ముఖ్య ఆర్థిక సలహాదారు మాధవన్‌కుట్టి వివరించారు.

**డిపాజిట్ల కంటే రుణ వృద్ధే ఎక్కువ**

వ్యవస్థలో నిధులు ఎక్కువగా ఉన్నప్పటికీ ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలు లేవని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఆర్థికవేత్త గౌర సేన్‌గుప్తా అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో డిపాజిట్ల వృద్ధితో పోలిస్తే, రుణాల వృద్ధి బలంగా ఉండటమే ఇందుకు కారణమన్నారు. కాబట్టి, ప్రస్తుత మిగులు నిధులు మార్కెట్లో అదనపు ద్రవ్య లభ్యతగా మారి, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను సృష్టించలేవని స్పష్టం చేశారు. బాండ్ల రాబడి పెరగడం, ఈక్విటీ మార్కెట్ల పతనం వంటి పరిణామాల వల్ల ఆర్థిక పరిస్థితులు ఇప్పటికే కఠినతరంగా మారాయని, అందువల్ల ద్రవ్యోల్బణ ప్రభావం ఉండదని గౌర సేన్‌గుప్తా వివరించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రిన్సిపల్ ఎకనమిస్ట్ సాక్షి గుప్తా స్పందిస్తూ.. అవసరాన్ని బట్టి, ఆర్‌బీఐ తాత్కాలికంగా నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని పెంచే అవకాశముందని పేర్కొన్నారు. దీనివల్ల నగదు సమతుల్యత దెబ్బతినదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**రికార్డుస్థాయిలో ఎఫ్‌సీఎన్ఆర్(బి) డిపాజిట్లు**

విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల నుంచి దేశీయ బ్యాంకులు రికార్డు స్థాయిలో విదేశీ కరెన్సీని ఆకర్షించాయి. ఆర్‌బీఐ ప్రవేశపెట్టిన ప్రత్యేక ఎఫ్‌సీఎన్ఆర్(బి) డిపాజిట్ల పథకం ఆగస్టు 31న ముగిసింది. స్వాప్ సదుపాయం కింద దాదాపు రూ.12.01 లక్షల కోట్ల (127.23 బిలియన్ డాలర్ల) విదేశీ కరెన్సీ నాన్

# టైగర్ కా హుకూం.. 'జైలర్ 2' విడుదల తేదీ ఖరారు



మాఫియా, ప్రతీకార నేపథ్యం, కుటుంబ అంశాల మేళవింపుగా రూపొంది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రం 'జైలర్'. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదల ఖరారైంది. 'జైలర్ 2' రిలీజ్ డేట్‌పై ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్నప్పటికీ తాజాగా టీమ్ అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 15న దీన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపింది.'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుందని గతంలో శివరాజ్ కుమార్ తెలిపారు.

# ఇలాంటి విజయం దశాబ్దానికి ఒకసారే



ఇది మన ఇంట్లో ఆడపిల్ల కథ... మన అమ్మానాన్నల కథ అనే అనుభూతిని కలిగించడంతోనే 'ఇరుముడి' సినిమాకి ఇంత ఆదరణ లభించిందన్నారు శివ నిర్వాణ. ఆయన దర్శకత్వంలో... రవితేజ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రమే 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఆగస్టు 21న విడుదలై రికార్డుస్థాయి వసూళ్లతో విజయవంతంగా ప్రదర్శితమవుతోందీ చిత్రం. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ "భావోద్వేగాలు, వాస్తవికత ఉట్టిపడే ప్రపంచం, భక్తి నేపథ్యం ఈ మూడు పార్శ్వాల మేళవింపు అద్భుతంగా కుదిరింది. ఈ కథ అనుకున్నప్పుడే థియేటర్లలో ప్రేక్షకుల్ని కదిలించేలా గాఢమైన ప్రభావం చూపించాలనుకున్నా. ఆ విషయంలో విజయం సాధించింది. రవితేజని కూడా ప్రేక్షకులు కొత్తగా చూడబోతున్నారని కథ రాసేటప్పుడే అర్థమైంది. ఆయన్ని ప్రేక్షకులు త్రినాథ్ పాత్రలోనే చూశారు. ఇలాంటి ఓ కథతో రవితేజని సంప్రదించి, ఆయనతో చేయడం నాకెంతో తృప్తినిచ్చింది. ఇంతమంది మహిళలు థియేటర్లకు తరలిరావడం నేనెప్పుడూ చూడలేదు.చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకూ మూడు తరాలు చూస్తూ ఆదరిస్తున్న సినిమా ఇది. ఇంతకుముందు నా పేరు వినిపించగానే 'నిన్ను కోరి', 'మజిలీ', 'ఖుషి' సినిమాల్ని గుర్తు చేసుకునేవారు. 'ఇరుముడి' తర్వాత శివ నిర్వాణ సినిమా ఎలా అయినా ఉండొచ్చనే అభిప్రాయాన్ని కలిగించింది. అలాంటి ప్రశంసలు ప్రేక్షకుల నుంచి రావడం ఎంతో కిక్కిచ్చింది" అన్నారు.నవీన్ ఎర్నేని మాట్లాడుతూ "ఇలాంటి విజయాలు కెరీర్‌లో ఎవరికైనా ఒకసారి లేదా రెండుసార్లు మాత్రమే వస్తాయి. ఈ విజయంపై మేమూ రవితేజ చాలా సంతోషంగా ఉన్నాం. దశాబ్దానికి ఒకసారే ఇలాంటి విజయం వస్తుంటుంది. ఈ సినిమా ప్రతి రోజూ ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈమధ్య కాలంలో సినిమాలు రెండు మూడు వారాలు ఆడడమే ఎక్కువ అనే పరిస్థితి. ఈ సినిమా ట్రెండ్‌ని మార్చింది. ఈ నెల 10న ఓ భారీ వేడుకని నిర్వహిస్తున్నాం" అన్నారు.వై.రవిశంకర్ మాట్లాడుతూ "మా అంచనాల్ని మించి ఆదరణ పొందుతున్న చిత్రమిది. ఒక సినిమా బాగా ఆడిందంటే చిత్ర పరిశ్రమలోని ప్రతి సినిమాకీ ప్రయోజనం కలుగుతుంది. పరిశ్రమలో ఆరోగ్యకరమైన వాతావరణానికి కారణం అవుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాతలతోపాటు సినిమాలో కీలక పాత్ర పోషించిన నక్షత్ర పాల్గొన్నారు.

# పవన్ ప్రతి అడుగూ మేలు కోసమే: చిరంజీవి



ప్రతి క్షణం ప్రజలకు మేలు చేయాలనే తపన, బాధ్యతతో కూడిన సంకల్పం.. ఇవన్నీ చిన్నప్పటి నుంచే కల్యాణ్ బాబులో చూశానని అన్నారు అగ్రహీరో చిరంజీవి. తనను ఎన్నుకున్న పిఠాపురం ప్రజలకు, ఆయన కేవలం ప్రజా ప్రతినిధిగానే కాకుండా ఒక కుటుంబ సభ్యుడిలా అండగా నిలుస్తున్నారని చెప్పారు. బుధవారం పవన్ కల్యాణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఓ పోస్ట్ పెట్టారు చిరంజీవి. "కల్యాణ్.. తాను చేసే ప్రతి పనిలో పూర్తిగా నిమగ్నమవుతూ, తన ప్రతి అడుగూ పదిమందికి మేలు చేయాలనే తపనతో వేస్తాడు.మా కుటుంబంపై ఎంత ప్రేమ చూపిస్తాడో.. తనను నమ్మిన ప్రజలపైనా అంతే ప్రేమను చూపిస్తాడు. ఏపీ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల మౌలిక అవసరాల కల్పన కోసం అంకిత భావంతో పనిచేస్తూ.. పాలనలో తనదైన ముద్ర వేస్తున్నాడు. ఏళ్లుగా పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు శాశ్వత  పరిష్కారాలు చూపడం, మారుమూల ప్రాంతాలకు కూడా అభివృద్ధిని తీసుకెళ్లడం చూస్తుంటే ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే కల్యాణ్ బాబు.. ప్రతి అడుగులోనూ విజయం సాధించాలని కోరుకుంటున్నా"ని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.దీనిపై పవన్ స్పందిస్తూ...."మీ ప్రేమ, ఆప్యాయత,  శుభాకాంక్షలకు నా ధన్యవాదాలు. నాపై మీకున్న నమ్మకం, చిన్నప్పటి నుంచి మీరు అందించిన మద్దతు నా జీవితంలో ఎంతో ప్రత్యేకమైనవి. తండ్రి స్థానంలో ఉండి నాకు మార్గనిర్దేశనం చేసిన మీరు.. నా జీవితంలో మొట్టమొదటి హీరో" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు పవన్.

# అప్సరసగా రాశీ సింగ్...

ఇంటర్నెట్ డెస్క్: అందాల అప్సరసగా అలరించేందుకు సిద్ధమయ్యారు నటి రాశీ సింగ్.  'రంభ ఊర్వశి మేనక'  అంటూ అల్లరి నరేశ్‌తో కలిసి థియేటర్‌లలో సందడి చేసయనున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 4న విడుదల కానున్న నేపథ్యంలో రాశీ గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.. ఛత్తీస్‌గఢ్‌లో జన్మించిన రాశీ సింగ్.. ఫ్యాషన్ రంగంలో రాణిస్తూనే దిల్లీ విశ్వవిద్యాలయంలో చదువు పూర్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో జన్మించిన రాశీ సింగ్.. ఫ్యాషన్ రంగంలో రాణిస్తూనే దిల్లీ విశ్వవిద్యాలయంలో చదువు పూర్తి చేశారు.సినిమాల్లోకి రాకముందు ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగం చేశారు. నటనపై ఆసక్తితో పరిశ్రమలోకి వచ్చారు. నటనపై ఆసక్తితో పరిశ్రమలోకి వచ్చారు.ఆది సాయికుమార్ సరసన 'శశి 'తో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు.ప్రియాంక చోప్రా, దీపికా పదుకొణె, అనుష్క శెట్టి, సమంత అంటే ఇష్టం. అల్లు అర్జున్‌కు జోడీగా నటించడం రాశి కల. రొమాంటిక్ కామెడీ జానర్ సినిమాలకు ప్రాధాన్యతనిస్తా.. కథ బాగుంటే సీనియర్ హీరోలకు జోడీగా అయినా చేస్తా'నన్నారు.తన పాత్రలతోనే ప్రేక్షకులు గుర్తుంచుకోవాలని. అందుకే స్క్రిప్ట్ బాగా చదివి.. సెలక్టివ్‌గా సినిమాలు చేస్తానని చెప్పారు.



# పెళ్లి తర్వాత మూడు నెలలు ఒకరినొకరం చూసుకోలేదు: రష్మిక



గాయం నుంచి కోలుకున్న రష్మిక తిరిగి వర్క్‌లో బిజీగా మారేందుకు సిద్ధమయ్యారు. తాజాగా తన గాయం గురించి రష్మిక మాట్లాడుతూ.. భర్త విజయ్ దేవరకొండతో సమయం గడిపేందుకే ఇలా అయిందని సరదాగా వ్యాఖ్యానించారు."పెళ్లయిన తర్వాత మూడు నెలల పాటు మేమిద్దరం ఒకరినొకరు చూసుకోలేదు. కేవలం ఫోన్‌లోనే మాట్లాడుకునేవాళ్లం. 'కాస్త విశ్రాంతి ఇద్దాం. నిన్ను ఇంట్లోనే ఉంచుతా' అని విశ్వమే ఇలా నాకు గాయం అయ్యేలా ప్లాన్ చేసిందేమో అనిపించింది. పెళ్లయ్యాక మేమిద్దరం కలిసి ఎక్కువ సమయం గడపడం ఇదే తొలిసారి. ఇది వినడానికి వింతగా అనిపించినా.. నాకు ఈ సమయం చాలా నచ్చింది. ఇద్దరం కలిసి ఇంట్లో ఆనందంగా గడిపాం. విజయ్‌కు ఎక్కువగా సీరియస్ డ్రామాలు, షోలు ఇష్టం. నాకేమో కే-డ్రామాలు (కొరియన్ డ్రామాలు) అంటే పిచ్చి. మేమిద్దరం రెండూ చూశాం. ఆయనకు కూడా కే-డ్రామాలు అలవాటు చేసేశా" అని రష్మిక సరదాగా చెప్పారు. విజయ్  తనను ఎప్పుడూ ఆటపట్టించేవాడని రష్మిక గుర్తుచేసుకున్నారు. 'మనం ఇలా ఎన్నో రోజులు గడపాలి. కానీ, ఎలాంటి గాయాలు లేకుండా' అంటూ జోక్స్ వేసేవాడని చెప్పారు. విశ్రాంతి తీసుకున్న రోజులు ఎప్పటికీ మంచి జ్ఞాపకాలుగా గుర్తుండిపోతాయని తెలిపారు.'మైసా'  చిత్రీకరణ సమయంలో రష్మిక గాయపడ్డారు. షూటింగ్‌లో భాగంగా ఓ పాటకు డ్యాన్స్ చేస్తుండగా తుంటి భాగంలో బలమైన గాయమైంది. దీంతో కొన్ని వారాలు విశ్రాంతి తీసుకున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ చిత్రాన్ని నవంబరు 27న పాన్ ఇండియా భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఇటీవలే మేకర్స్ ప్రకటించారు. ఇక పెళ్లి తర్వాత విజయ్ దేవరకొండ, రష్మిక కలిసి నటిస్తోన్న 'రణబాలి' అక్టోబర్ 16న విడుదల కానుంది.

# పనీర్‌తో పసందైన రుచులు



పనీర్ రుచిగా ఉండటమే కాదు.. మంచి పోషకాహారం కూడా. దీంతో దమ్ పనీర్, చిల్లీ పనీర్ వంటి కూరలు, టిక్కా, పకోడీ, సమోసా లాంటి చిరుతిళ్లు, ఖీర్, సందేశ్ లాంటి స్వీట్లు.. ఇలా బోలెడన్ని రకాల వంటకాలు చేసుకోవచ్చు. మీ కోసం పనీర్‌తో కొన్ని ప్రత్యేక రెసిపీలు..

**భునా మసాలా**

కావలసినవి: పనీర్ – పావు కిలో, నూనె – 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు – తగినంత, క్రీమ్ – 2 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు – కప్పు, టొమాటో ముక్కలు – ముప్పావు కప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్ – ఒకటిన్నర స్పూన్లు, జీడిపప్పుల పేస్ట్ – రెండున్నర టేబుల్ స్పూన్లు, వెన్న, జీలకర్ర, కసూరీ మేథీ, కారం, జీలకర్ర పొడి, పచ్చిమిర్చి ముద్ద – స్పూన్ చొప్పున, గరం మసాలా, పసుపు – అర స్పూన్ చొప్పున, ధనియాల పొడి – 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు – గుప్పెడు

తయారీ: పనీర్‌ను అంగుళమంత ముక్కలుగా కోసి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడిచేసి జీలకర్ర వేయాలి. అది వేగాక ఉల్లితరుగును లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి జోడించాలి. ఒక నిమిషం వేయించి.. టొమాటో ముక్కలు, పసుపు, ధనియాలు, జీలకర్ర పొడులు, కారం, ఉప్పు వేసి నిరంతరం కలియబెడుతూనే ఉండాలి. ముక్కలు బాగా వేగి.. నూనె తేలుతున్నప్పుడు జీడిపప్పుల పేస్ట్, కొద్దిగా నీళ్లు జోడించాలి. నాలుగు నిమిషాల తర్వాత పనీర్, గరం మసాలా, కసూరీ మేథీ, వెన్న, క్రీమ్ జతచేయాలి. సన్న సెగ మీద ఇంకో రెండు నిమిషాలుంచి.. కొత్తిమీర చల్లి దించేయాలి. అంతే.. పసందైన 'పనీర్ భునా మసాలా' తయారైపోతుంది. ఇది అన్నం, చపాతీలు ఎందులోకైనా బాగుంటుంది.

**పనీర్ చమ్ చమ్**

కావలసినవి: పనీర్ – 250 గ్రా, కొబ్బరి తురుము – అర కప్పు, మైదా, రవ్వ – స్పూన్ చొప్పున, పంచదార – 2 కప్పులు, నీళ్లు – 5 కప్పులు, యాలకుల పొడి – అర స్పూన్, కుంకుమపువ్వు – కొద్దిగా, పాలు – 2 టేబుల్ స్పూన్లు, పిస్తా, బాదంపప్పు పలుకులు – 2 టేబుల్ స్పూన్ల చొప్పున

తయారీ: గోరువెచ్చని పాలలో కుంకుమపువ్వు వేసి నానబెట్టాలి. పనీర్‌ను తుంచి మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో మైదా, రవ్వ వేసి మళ్లీ మళ్లీ కలిపి.. మెత్తగా అయ్యాక.. కోలగా ఆకృతులు చేయాలి. వెడల్పాటి గిన్నెలో పంచదార, కొన్ని నీళ్లు, యాలకుల పొడి వేసి మరిగించాలి. ఈ పాకంలో పనీర్ చమ్ చమ్‌లు వేసి ఉడికించాలి. పావుగంట తర్వాత కుంకుమపువ్వు కలిపిన పాలు జతచేయాలి. మరో ఐదు నిమిషాలు ఉడికించి, సెగ తీసేయాలి. ఒక గంట అలా ఉంచితే.. పాకాన్ని పీల్చుకుంటాయి. ఇప్పుడు పాకం లోంచి తీసి.. కొబ్బరి తురుములో దొర్లించాలి. పైన సన్నగా తరిగిన డ్రైఫ్రూట్స్ చల్లితే.. నోరూరించే 'పనీర్ చమ్ చమ్' సిద్ధం. పనీర్‌లో తడి ఎక్కువగా ఉంటే చమ్ చమ్‌లు పాకంలో ఉడుకుతున్నప్పుడు విరిగిపోతాయి. కాబట్టి పనీర్‌ను బాగా వడకట్టి, మెత్తగా అయ్యేట్లు కలపాలి.

**షాహీ కుర్మా**

కావలసినవి: పనీర్ – పావు కిలో, ఉల్లి తరుగు, కొబ్బరి తురుము – అర కప్పు చొప్పున, పుదీనా, కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్ల చొప్పున, టొమాటో ప్యూరీ – కప్పు, ఉప్పు – తగినంత, పసుపు – పావు స్పూన్, బిర్యానీ ఆకు – 1, యాలకులు, నల్ల యాలకులు – 2 చొప్పున, జీలకర్ర, కారం, అల్లం వెల్లుల్లి ముద్ద – స్పూన్ చొప్పున, ధనియాలు, జీలకర్ర పొడులు, గరంమసాలా – అర స్పూన్ చొప్పున, బాదం, జీడిపప్పులు – గుప్పెడు, పెరుగు – అర కప్పు, నూనె – 4 స్పూన్లు

తయారీ: సగం నూనె వేడిచేసి.. పనీర్ ముక్కలను వేయించాలి. బాదంపప్పులను వేడినీళ్లలో నానబెట్టి పొట్టు తీయాలి. అందులో కొద్దిగా నీళ్లు, జీడిపప్పులు, కొబ్బరి తురుము జోడించి గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో మిగిలిన నూనె వేసి.. బిర్యానీ ఆకు, జీలకర్ర, రెండు రకాల యాలకులను వేయించాలి. అవి వేగాక.. ఉల్లి తరుగును దోరగా వేయించి.. అల్లం వెల్లుల్లి పేస్టు, పుదీనా, పసుపు, జీలకర్ర పొడి, కారం, ఉప్పు, టొమాటో ప్యూరీ జోడించి కలియతిప్పుతుండాలి. నాలుగు నిమిషాలయ్యాక కొబ్బరి మిశ్రమం జతచేయాలి. మరో ఏడెనిమిది నిమిషాల తర్వాత వేయించిన పనీర్, గరంమసాలా, ధనియాల పొడి, పెరుగు చేర్చాలి. చివర్లో కొత్తిమీర వేసి దించేస్తే.. వహ్వా అనిపించే'పనీర్ షాహీ కుర్మా' తయారైపోతుంది.

**బ్రెడ్ రోల్స్**

కావలసినవి: పనీర్ – 200 గ్రా, బ్రెడ్ స్లైసులు – 12, ఉల్లి తరుగు, కొత్తిమీర – గుప్పెడు, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముద్ద, నిమ్మరసం – స్పూన్ చొప్పున, కారం, గరం మసాలా, మిరియాల పొడి, చాట్ మసాలా – అర స్పూన్ చొప్పున, ఉప్పు – తగినంత, మొక్కజొన్న పిండి – 2 టేబుల్ స్పూన్లు, నూనె – వేయించడానికి సరిపడా

తయారీ: వెడల్పాటి గిన్నెలో తురిమిన పనీర్, ఉల్లి, పచ్చిమిర్చి, అల్లం, కారం, గరం మసాలా, చాట్ మసాలా, మిరియాల పొడి, ఉప్పు, నిమ్మరసం, కొత్తిమీర వేసి కలపాలి. ఈ మిశ్రమంతో పొడవుగా రోల్స్ చేసుకోవాలి. మొక్కజొన్న పిండిలో రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి కలిపి ఉంచాలి. బ్రెడ్ స్లైసుల అంచులను తొలగించాలి. ఒక్కో స్లైస్‌ను నీళ్లలో ముంచి, వెంటనే తీసేయాలి. దాని మధ్యలో పనీర్ ఫిల్లింగ్‌ను ఉంచి, చాపలా చుట్టి, అంచులను మూసేయాలి. వీటిని మొక్కజొన్న పిండిలో ముంచి తీసి, కాగుతున్న నూనెలో వేయిస్తే.. పనీర్ బ్రెడ్ రోల్స్ సిద్ధం. వేడివేడిగా టొమాటో సాస్ లేదా పుదీనా చట్నీతో వడ్డించారంటే వహ్వా అనేస్తారంతా. ఇవి సాయంత్రం చిరుతిండిగా చాలా బాగుంటాయి.

**పనీర్ చీజ్ బాల్స్**

కావలసినవి: పనీర్ – 200 గ్రా, చీజ్ – 100 గ్రా, ఉప్పు – తగినంత, బంగాళదుంపలు – 2, మొక్కజొన్న పిండి – 3 టేబుల్ స్పూన్లు, బ్రెడ్ పౌడర్ – అర కప్పు,

# నోరూరించే చామాకు వడలు



సాయంత్రం వేళ వేడివేడి చిరుతిండి కావాలనిపిస్తుంది. అందుకోసం.. తరచూ తినే ఆలూ బజ్జీ, ఉల్లి పకోడీ లాంటివి కాకుండా కొంచెం భిన్నంగా ఉండాలంటే.. 'చామాకు వడలు' చేసేయండి. ఇవెంతో రుచిగా ఉండి, అందరికీ నచ్చేస్తాయి.

కావలసినవి: చామాకులు – 6, శనగపిండి – కప్పు, బియ్యప్పిండి – 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు – తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద, కారం, జీలకర్ర, ధనియాల పొడులు – స్పూన్ చొప్పున, నువ్వులు – 2 స్పూన్లు, ఇంగువ – చిటికెడు, నూనె – వేయించడానికి సరిపడా

తయారీ: చామాకులను కడిగి, తొడిమెలు తీసేయాలి. వెనుక భాగంలో ఎత్తుగా కనిపిస్తున్న మధ్యలోని ఈనెను చాకుతో కోసి.. చదునుగా ఉండేట్లు చేయాలి. ఆకులు మరీ పెద్దగా ఉంటే సగానికి తుంచాలి. శనగపిండిలో బియ్యప్పిండి, ఉప్పు, వెల్లుల్లి ముద్ద, కారం, జీలకర్ర, ధనియాల పొడులు, ఇంగువ వేసి.. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండి కలపాలి. పిండి గట్టిగా ఉండాలి. వెడల్పాటి పళ్లెంలో చామాకును ఉంచి.. తగినంత పిండిని సమంగా పూసి, నువ్వులు చల్లాలి. దాని మీద మరో ఆకు ఉంచి అలాగే చేయాలి. అలా ఒకదాని మీద ఒకటి చొప్పున అన్నీ అయ్యాక.. గట్టిగా చాపలా చుట్టాలి. ఈ రోల్స్‌ను సుమారు పావుగంట సేపు ఆవిరి మీద ఉడికించాలి. చల్లారాక.. ముక్కలుగా కట్‌చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. నోరూరించే చిరుతిండి సిద్ధం.

# నేపాల్ వరదల్లో.. వందల మందిని కాపాడి!

**ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటానికి రెస్క్యూ బృందాలు తమ ప్రాణాల్నే పణంగా పెడుతుంటాయి. ఇటీవల నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అక్కడి సైన్యం అలుపు లేకుండా శ్రమిస్తోంది.**







ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటానికి రెస్క్యూ బృందాలు తమ ప్రాణాల్నే పణంగా పెడుతుంటాయి. ఇటీవల నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అక్కడి సైన్యం అలుపు లేకుండా శ్రమిస్తోంది. వాళ్లలో ఒకరైన ప్రియా అధికారి పేరు ప్రస్తుతం వార్తల్లో మార్మోగుతోంది. ఆ దేశంలోనే తొలి మహిళా హెలికాప్టర్ కెప్టెన్‌గా పేరుగాంచిన ఆమె.. తన నేతృత్వంలో ఆరు రోజుల్లోనే వందకు పైగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించి కొన్ని వందల మంది ప్రాణాలను కాపాడగలిగారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించడంలో ఆమెకు ఆమే సాటి. మరి, నేపాల్ విలయంలోనూ తనదైన ధైర్యసాహసాలు ప్రదర్శించి ధీరగా మన్ననలందుకుంటోన్న ప్రియ.. అసలు ఈ రంగంలోకి ఎలా వచ్చారో తెలుసుకుందాం రండి..

**మెడిసిన్ చదవాలనుకొని..!**

ప్రియ స్వస్థలం కాఠ్‌మండూ. ఐదుగురు అక్కచెల్లెళ్లలో ఒకరైన ఆమె ఉన్నత చదువులు చదవాలని.. డాక్టర్‌గా స్థిరపడాలని చిన్న వయసు నుంచే కలలు కన్నారు. అయితే ఒకానొక సమయంలో అనుకోకుండా తన కెరీర్ లక్ష్యమే మారిపోయిందంటున్నారామె. 'ఇంట్లో అందరం ఆడపిల్లలమే అయినా మా అమ్మానాన్నలు ఏనాడూ మమ్మల్ని తక్కువ చేసి చూడలేదు. 'చదువే నీకు గుర్తింపు తెచ్చిపెడుతుంది' అని మా అమ్మ ఎప్పుడూ మాతో చెబుతుండేది. ఆమె మాటల స్ఫూర్తితోనే మెడిసిన్ చదవాలనుకున్నా. కానీ నా కల ఫలించలేదు. దాంతో పర్యావరణ శాస్త్రంలో బీఎస్సీ పూర్తిచేశా. విదేశాల్లో పైచదువుల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఎయిర్ హోస్టెస్‌గా పనిచేశా. ఈ క్రమంలోనే ఓరోజు స్నేహితులతో కలిసి హెలికాప్టర్‌లో జాయ్ రైడ్‌కి వెళ్లా. ఈ అనుభవం నా కెరీర్ ఆశయాన్నే పూర్తిగా మార్చేసింది. ఈ జర్నీతో హెలికాప్టర్ పైలట్ అవ్వాలన్న కోరిక నాలో కలిగింది. అందుకే ప్రయాణంలో ఉన్నప్పుడే 'నేనూ మీలా హెలికాప్టర్ పైలట్ అవ్వాలంటే ఏం చేయాలి?' అని పైలట్‌ని అడిగా. అంతే.. నాలుగు నెలల్లోపే పైలట్ శిక్షణ తీసుకోవడానికి ఫిలిప్పీన్స్ వెళ్లిపోయా..' అంటోన్న ప్రియ.. ఆపై ఎంబీఏ కూడా పూర్తిచేశారు. 2017లో హెలికాప్టర్ కెప్టెన్‌గా విధుల్లో చేరిన ఆమె.. నేపాల్‌లోనే 'తొలి మహిళా హెలికాప్టర్ కెప్టెన్'గా ఘనత సాధించారు.

**ఆరు రోజుల్లో**
**100కుపైగా రెస్క్యూ ఆపరేషన్లు**
**కొన్ని వందల మందిని సురక్షితంగా కాపాడిన ప్రియా**
**నేపాల్ తొలి మహిళా హెలికాప్టర్ కెప్టెన్**
**ఎవరెస్ట్‌పై 6,200 మీటర్ల ఎత్తులో రెస్క్యూ సేవలు**
**2017లో హెలికాప్టర్ కెప్టెన్‌గా విధుల్లో చేరిక**
**వరద సహాయక చర్యల్లో 20 హెలికాప్టర్లు పనిచేస్తున్నాయి**
**నెట్స్‌తో బాధితులను హెలికాప్టర్లలోకి తరలింపు**
**ప్రియా ధైర్యసాహసాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు**

**రెస్క్యూ ఆపరేషన్లతో వైరల్!**

అయితే అక్కడితో సంతృప్తి పడలేదు ప్రియ. కేవలం పైలట్‌గానే కాకుండా.. ఎత్తైన ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు చేయడంలోనూ నైపుణ్యాలు సంపాదించాలనుకున్నారు. ఈ ఆలోచనతోనే ఈ దిశగా కఠోర శిక్షణ తీసుకున్న ఆమె.. అప్పట్నుంచి హిమాలయ పర్వతాల్లో సెర్చ్–రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఎవరెస్ట్‌ను అధిరోహించే పర్వతారోహకుల్లో గాయపడిన వారిని సురక్షితంగా భూమికి చేర్చుతున్నారు ప్రియ. ఇలా ఇప్పటి వరకు వందల మందిని రక్షించారామె. ఎవరెస్ట్‌పై సుమారు 6,200 మీటర్ల ఎత్తులో చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్లలోనూ కీలకంగా వ్యవహరించారు. ఇక ఇటీవలే నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారామె. ఈ క్రమంలోనే తన నేతృత్వంలో ఆరు రోజుల్లో సుమారు 100 రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించి.. కొన్ని వందల మంది ప్రాణాలు కాపాడగలిగారు ప్రియ.

'వరద బాధితుల్ని రక్షించేందుకు దాదాపు 20 హెలికాప్టర్లు పనిచేస్తున్నాయి. బురద ఉన్న ప్రాంతంలో చాపర్లను పూర్తిగా నేలపై దించకుండానే నెట్స్ సహాయంతో బాధితుల్ని పైకి లాగి హెలికాప్టర్లలోకి చేర్చుతున్నాం. ఇది నిజంగా సవాలనే చెప్పాలి. అయితే ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకున్న బాధితుల్ని కాపాడేందుకేగా మేమున్నది.. అందుకు తగినట్లుగానే శిక్షణ పొందా..' అంటూ గర్వంగా చెబుతోన్న ప్రియ.. తన స్ఫూర్తితోనైనా నేపాల్‌లో మహిళా పైలట్ల సంఖ్య పెరగాలని ఆశిస్తున్నారు. ఇలా ప్రియ చూపిస్తోన్న తెగువకు ఆ దేశమే కాదు.. ప్రపంచమంతా ఆమెపై ప్రశంసలు కురిపిస్తోంది.




# ఇంపాక్ట్‌గా కాదు..

# పూర్తిస్థాయి ప్లేయర్‌గానే ధోని!

ఇంపాక్ట్ రూల్ వద్దు అని కొందరు.. కావాలని మరికొందరు వాదిస్తున్నారు. దీనిపై ఇప్పటికే పది ఫ్రాంచైజీల కెప్టెన్ల అభిప్రాయాలను బీసీసీఐ తీసుకున్న సంగతి తెలిసిందే. వచ్చే సీజన్‌లో ఆ రూల్‌ను ఉంచుతారా? లేదా? అనేది బోర్డు నిర్ణయంపై ఆధారపడి ఉంది. ఒకవేళ ఇంపాక్ట్ రూల్‌ను తీసేస్తే ఎంఎస్ ధోని ఐపీఎల్ భవితవ్యం కూడా ఇబ్బందుల్లో పడుతుందనే వాదన వినిపిస్తోంది. గత సీజన్‌లో గాయం కారణంగా ఒక్క మ్యాచ్‌లోనూ అతడు ఆడలేదు. వచ్చే ఎడిషన్‌లో తప్పకుండా బరిలోకి దిగుతాడని సీఎస్‌కే అభిమానులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇంపాక్ట్ రూల్ లేకపోతే పరిస్థితి ఏంటనేదీ పలువురిలో ఆందోళన కలిగిస్తోంది. అయితే, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు బద్రినాథ్ మాత్రం ధోని అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పాడు. ఐపీఎల్ 2027 సీజన్‌లో తలా తప్పకుండా ఆడతాడని వెల్లడించాడు. "ధోని నాతో వ్యక్తిగతంగా ఓ మాట చెప్పాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా కాదు.. ఫుల్‌టైమ్ వికెట్ కీపర్‌గానే ఆడతానని అన్నాడు. దానర్థం 20 ఓవర్లూ అతడు మైదానంలో ఉంటాడు. ఒకవేళ నిజంగానే ధోని బరిలోకి దిగితే సీఎస్‌కేకు ప్రయోజనమే. కానీ, ధోని శరీరం అంత సమయం సహకరిస్తుందా? అనేది అనుమానం. గతంలో ఫ్లెమింగ్ ఇదే మాట అన్నట్లు గుర్తు. ధోని ఎక్కువగా 16 లేదా 17వ ఓవర్ తర్వాత బ్యాటింగ్‌కు వస్తుంటాడు. అతడి పాత్ర చాలా పరిమితంగానే ఉంటుంది" అని బద్రినాథ్ అన్నాడు.

"శివమ్ దూబె బౌలింగ్ భారత్‌కు అవసరం కానీ.. సీఎస్‌కేకు కాదు. అతడి విషయంలో ఇంపాక్ట్ రూల్‌ను వినియోగించాల్సిన పనిలేదు. అలాగే అకీల్ హుస్సేన్‌ను తప్పకుండా ప్లేయింగ్ ×లో ఉంచాలి. సీఎస్‌కే మాత్రం అతడిని ఇంప్టాక్‌గానే తీసుకొస్తోంది. ఒకవేళ బ్యాటింగ్‌లో ఇబ్బంది పడినప్పుడు అదనంగా మరో బ్యాటర్‌ను తీసుకొంటోంది. దీంతో అకీల్ సేవలను కోల్పోయిన పరిస్థితులను మనం చూశాం. ఇక్కడ ఇంపాక్ట్ రూల్‌ను తప్పుబట్టేందుకు ఏమీ లేదు. సరిగ్గా వినియోగించుకొనే వ్యూహం ఆయా జట్లకే ఉండాలి" అని బద్రినాథ్ వ్యాఖ్యానించాడు.




# ఆసియా కప్..

## శతకం బాదిన స్మృతి మంధాన

మహిళల టీ20 ఆసియాకప్‌లో భాగంగా హాంకాంగ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో భారత ఇన్నింగ్స్ ముగిసింది. నిర్ణీత 20 ఓవర్లలో టీమ్‌ఇండియా 193/5 పరుగులు చేసింది. స్మృతి మంధాన (124) (ాంతీఉఅ మీుఅస్త్రుఖుఅు) శతకంతో విరుచుకుపడింది. షెఫాలీ వర్మ (28), ప్రతీక రావల్ (10), రిచా ఘోష్ (11), హర్మన్ ప్రీత్ కౌర్ (10) పరుగులు చేశారు. హాంకాంగ్ బౌలర్లలో మరీనా 2, రుచితా వెంకటేశ్, జాయ్‌లీన్ కౌర్ ఒక్కో వికెట్ తీశారు.

## మళ్లీ వీవీఎస్ లక్ష్మణ్‌కే అవకాశం..

# కేంద్రం ఆమోదం



మరో రెండు వారాల్లో మొదలయ్యే ఆసియా క్రీడల్లో టీమ్‌ఇండియా తలపడనున్న సంగతి తెలిసిందే. నేరుగా క్వార్టర్ ఫైనల్‌లో తలపడనుంది. జపాన్ వేదికగా ఈ క్రీడలు జరగనున్నాయి. అయితే, భారత జట్టుతోపాటు కోచ్‌గా వెళ్లేందుకు వీవీఎస్ లక్ష్మణ్‌కు మళ్లీ అవకాశం వచ్చింది. ఈ మేరకు కేంద్ర క్రీడల శాఖ ఆమోదం తెలిపింది. కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్ జాబితాలో వీవీఎస్ లక్ష్మణ్ పేరూ ఉంది. టీమ్‌ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్థానంలో లక్ష్మణ్ ఈ బాధ్యతలను నిర్వర్తిస్తాడు. దాదాపు అదే సమయంలో వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో భారత్ తలపడనుంది. అందుకే, గంభీర్ స్వదేశంలోనే ఉంటాడని బీసీసీఐ పేర్కొంది.

**లక్ష్మణ్ టీమ్ ఇదీ..**

ఆసియా క్రీడలకు లక్ష్మణ్ కోచ్‌గా వెళ్లడం ఇది వరుసగా రెండోసారి. 2023లో చైనా వేదికగా జరిగిన పోటీలకూ లక్ష్మణే మార్గదర్శకుడు. అప్పుడు టీమ్‌ఇండియా బంగారు పతకం నెగ్గింది. ఆ తర్వాత పలు సిరీస్‌లకూ గంభీర్ స్థానంలో లక్ష్మణ్ కోచ్‌గా వెళ్లాడు. ఈసారి ఆసియా క్రీడలకు తన కోచింగ్ బృందంలో మాజీ క్రికెటర్లు సునీల్ జోషి, హృషికేశ్ కనిత్కర్, శుభదీప్ ఘోష్‌కు అవకాశం దక్కింది. మరూఫ్ ఫజందార్‌ను టీమ్ లీడర్‌గా కేంద్రం నియమించింది. ఇప్పటికే టీ20 జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహిస్తుండగా.. అతడికి డిప్యూటీగా తెలుగు కుర్రాడు తిలక్ వర్మ కు అవకాశం దక్కింది. ఇందులో వైభవ్ సూర్యవంశీ, జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఉన్నారు. ఆసియా క్రీడల్లో అతిపిన్న వయస్కుడైన క్రికెటర్‌గా వైభవ్ నిలిచాడు. మరోవైపు హెడ్ కోచ్ అమోల్ ముజుందార్, అవిష్కార్ సాల్వి నేతృత్వంలోనే భారత అమ్మాయిల జట్టు ఆసియా క్రీడల బరిలోకి దిగనుంది.

## అన్ని జట్లూ ఇలానే చేస్తే బాగుండు..

## పాక్ 'లింక్డిన్ పోస్టు'పై బట్లర్ సెటైర్!




పాకిస్థాన్ క్రికెట్ తీరు విమర్శలకు గురవుతూనే ఉంది. ఇంగ్లాండ్ చేతిలో ఘోర ఓటమి, ఏడుగురిపై వేటు వేయడంతో ఆ జట్టు మాజీలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పుడు ఫీల్డింగ్ కోచ్ పదవి కోసం లింక్డిన్‌లో యాడ్ ఇవ్వడమూ సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురైంది. నెటిజన్లు తీవ్ర స్థాయిలో తమ కామెంట్లతో రెచ్చిపోయారు. ఈ క్రమంలో ఇంగ్లాండ్ ఆటగాడు జాస్ బట్లర్ కూడా కాస్త సెటైరికల్‌గా స్పందించాడు. అన్ని జట్లూ ఇలానే చేస్తే బాగుంటుందని పాక్‌పై వ్యంగ్యాస్త్రాలు గుప్పించాడు.

"పాకిస్థాన్ ప్రకటనను సమర్థించడానికి ప్రయత్నిస్తున్నా. తమ కొత్త ఫీల్డింగ్ కోచ్ నియామకం కోసం పాక్ సంప్రదాయ, ఆధునిక వ్యూహాన్ని అనుసరించిందని అనుకుంటున్నా. అందుకోసమే లింక్డిన్‌లో పోస్టు చేసింది. ప్రస్తుత రోజుల్లో అన్ని జట్లూ ఇలాంటి జాబ్ ప్రకటనలు ఇవ్వాలి. ఇంగ్లాండ్ కూడా అదే చేస్తుందేమో నాకైతే తెలియదు" అని బట్లర్ (జీశీం దీబ్‌శ్రీవతీ) వ్యాఖ్యానించాడు.

యూఎస్ ఓపెన్‌లో ఇదేం రచ్చ బాబోయ్..!

పాకిస్థాన్ ఫీల్డింగ్ కోచ్‌గా షేన్ మెక్‌డార్మెట్ పదవీకాలం గత వారమే ముగిసింది. సాధారణంగా అధికారికంగా నియామకం కోసం దరఖాస్తులను ఆహ్వానించడం పరిపాటి. కానీ, లింక్డిన్‌లో పోస్టు చేయడం మాత్రం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రతిభావంతులు దరఖాస్తు చేసుకోవాలని పాక్ బోర్డు ఆ పోస్ట్‌లో పేర్కొంది.

## ఘోరంగా ఓడింది గాక.. తిరిగి భారత్‌పైనే పాక్ అక్కసు!

ఇంగ్లాండ్ చేతిలో వరుసగా రెండు టెస్టుల్లో ఘోర ఓటమిపాలైన పాకిస్థాన్ జట్టుపై ఆ దేశ మాజీలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. పాక్ క్రికెట్ బోర్డు (ూజదీ) సరిగా లేకపోవడం వల్లే పాక్ క్రికెట్ పతనమవుతోందంటూ మండిపడ్డారు. అయితే, పీసీబీ చీఫ్ (ూజదీ జష్త్రఅవట) మోసిన్ నఖ్వీ మాత్రం తమ జట్టు ప్రదర్శనను సమర్థించుకుంటున్నాడు. అదే సమయంలో జట్టు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇటీవల కొన్ని పెద్ద జట్లు.. చిన్న టీమ్‌ల చేతిలో ఓడిన విషయాన్ని ప్రస్తావించాడు.

**అన్ని జట్లూ ఇలానే చేస్తే బాగుండు.. పాక్ 'లింక్డిన్ పోస్టు'పై బట్లర్ సెటైర్!**

"మిమ్మల్ని ఒక విషయం అడుగుతాను. ఇటీవల కాలంలో చిన్న జట్ల చేతిలో పెద్ద జట్లు ఓడిపోయాయి. అంతటితో అక్కడ క్రికెట్ ముగిసిపోయిందా? మాకు ఎవరైతే అవసరమో వారిని కచ్చితంగా జట్టులోకి తీసుకుంటాం. ఎవరైనా రాణించకపోతే లేదా ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయకపోతే మేమేం (ూజదీ) చేయగలం? మాకు ప్రతి మ్యాచ్, ప్రతి సిరీస్ ఎంతో ముఖ్యం. కచ్చితంగా టెస్ట్ మ్యాచ్‌లో జరిగిన దానిని తప్పుగా పరిగణించలేం. మేం ఈ రెండు మ్యాచ్‌లలో ఓడిపోయాం. కానీ, దేవుని దయతో వన్డేలు, టీ20ల్లో మాదిరిగానే రాబోయే రోజుల్లో టెస్టుల్లో పురోగతి సాధిస్తామని నమ్ముతున్నా. నేను విమర్శలకు ఎప్పుడూ భయపడలేదు, ఇకపై కూడా భయపడను.

నేను పీసీబీ చీఫ్‌గా వచ్చినప్పటి నుంచి క్రికెట్ నాశనమైందని అనేవారు ఒక విషయం గుర్తుంచుకోవాలి. మేం ఈ కోచింగ్ బృందాన్ని తీసుకురాకముందు జట్టు ర్యాంకింగ్స్ ఎలా ఉండేవో చూడండి. వన్డేల్లో ఎనిమిదో స్థానంలో ఉండేవాళ్లం. ఇప్పుడు ఐదో స్థానంలో ఉన్నాం. అలాగే టీ20ల్లో తొమ్మిదో స్థానం నుంచి ఆరో స్థానానికి వచ్చాం" అని మోసిన్ నఖ్వీ వ్యాఖ్యానించాడు. ఈ ఏడాది జూన్‌లో ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో భారత్ ఓటమిపాలైన విషయం తెలిసిందే. కొన్ని రోజుల క్రితం ముక్కోణపు టీ20 సిరీస్‌లో నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికాకు చుక్కెదురైంది. ఈ ఫలితాలను ఉద్దేశించే మోసిన్ నఖ్వీ తాజాగా ఈ తరహా వ్యాఖ్యలు చేశాడని, పీసీబీ చీఫ్ జట్టును సరైన దారిలో నడిపించకుండా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం సరికాదంటూ క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం





శుక్రవారం సెప్టెంబర్ 04, 2026
www.trinetnews.com


# వి"లక్షణ"-లక్ష్య కళాకారులు బత్తిన విక్రమ్ కుమార్







**తన నటనతో నవరసాలు పలికించారు**
**దర్శకత్వం వహించిన నాటకాలకు పురస్కారాలు**
**సాంస్కృతిక ప్రయాణం బహుముఖ విశేషం**
**కళా రూపకాలకు ప్రముఖుల నుండి ప్రశంసలు**


రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3, : సంస్కృతి-సంప్రదాయ మూలాలను, పరంపరా గత శాస్త్రీయ కళల్ని భద్రంగా కాపాడుకోవడం అనేది యజ్ఞ సమానం. నేటి ఆధునికత పోకడల ప్రపంచానికి అత్యంత ప్రాధాన్యమైనదికూడా. అటువంటి పవిత్రమైన సాంస్కృతిక రక్షణ యజ్ఞానికి ఎవరో ఒకరు కర్తృత్వం వహిస్తే తప్ప ఆ యజ్ఞ ఫలం పది మందికీ పంచలేం. అది ఒక్క సాధన-శోధన- పరశోధన-పరివ్యాప్తి ప్రాతిపదికన సంకల్పంగా ఆచమనీయం చేస్తేనే సాధ్యమవుతుంది. అలా సత్సంకల్పం చేసి సంప్రదాయ శాస్త్రీయ నృత్యాల పోషణ యజ్ఞానికి ఎవరో ఒకరు కంకణం కట్టుకోవాలి. అది నేనేయెందుకు కాకూడదు అనుకున్నారు. కాదు! సంసిద్ధులయ్యారు. ఆయనే వి"లక్షణ"-లక్ష్య కళాకారులు బత్తిన విక్రమ్ కుమార్ (విక్రమ్ గౌడ్).

కూచిపూడి నర్తకుడు, నాటక దర్శకుడు, అంతర్జాతీయ స్థాయిలో నృత్యోత్సవాల నిర్వాహకుడు, పత్రికా సంపాదకుడు...ఇలా చతుర్విధాభినయంగా సాగిస్తూనే క్రమం తప్పని విక్రమ్ కుమార్ సాంస్కృతిక ప్రయాణం బహుముఖ విశేషమైనది. గజ్జెకట్టి కూచిపూడి పీఠం వరకు విక్రమ్ కుమార్ నాట్య ప్రయాణం బాల్యంలోనే తండ్రి ప్రోత్సా హంతోనే ప్రారంభమైంది. పాఠశాల స్థాయి నుంచే నాట్యంపై అమితమైన ఆసక్తిచూపి ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి విభాగంలో అత్యుత్తమ ప్రతిభతో ప్రథమోన్నత(డిస్టింక్షన్) శ్రేణితో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (ఎం.ఏ.) పూర్తి చేశారు. ఆంధ్రా విశ్వ విద్యాలయంలో స్నాతకోత్తర విద్యను అభ్య సిస్తున్న సమయంలోనే, అక్కడ ప్రత్యేకంగా 'నృత్య విభాగం' ఏర్పాటు చేయడంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. అంతే కాకుండా, కూచిపూడి నృత్య రూపకాలలో ప్రధాన పాత్రలు పోషిస్తూ, విశ్వవిద్యాలయం తరఫున జాతీయ స్థాయి నాటక, నృత్య ఉత్సవాల్లో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు. పరిశోధనా రంగంలో విశేష కృషిశాస్త్రీయ నాట్య అభ్యాసంతో పాటు, నాట్య శాస్త్ర పరిశోధనలో ఆయన సృష్టించిన మార్కు-మార్పు అపారమైనది. ఎం.ఏ. కూచిపూడి చదువుతున్న రోజుల్లోనే "కూచిపూడిలో శివ తాండవం-సప్త తాండవాలు"పై లోతైన పరిశోధనచేశారు. ప్రసిద్ధ కవి పుట్టపర్తి నారాయణాచార్యుల రచనలతో పోల్చుతూ ఆయన సమర్పించిన పరిశోధనా గ్రంథానికి ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి శత శాతం ఆమోదం లభించడం ఆయన పాండిత్యానికి నిదర్శనం. ప్రయోగశీల కొరియోగ్రఫీ, నాటక రంగం సాంప్రదాయ కూచిపూడి సరిహద్దుల్ని దాటకుండానే, ఆధునిక శైలికి అద్దం పడుతూ విక్రమ్ కుమార్ రూపొందించిన కొరియోగ్రఫీ ప్రయోగాలు కళాభిమానుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. సింహాచల వరాహ లక్ష్మీనరసింహ స్వామి చరిత్ర ఆధారంగా రూపుదిద్దుకున్న ప్రయోగాత్మక కూచిపూడి నృత్య రూపకం "చెంచు లక్ష్మీ నరసింహ కల్యాణం" నిజంగా వీక్షణ యోగమే. కూచిపూడి శాస్త్రీయతతో ప్రారంభమై జానపద రూపంతో ముగిసే ఈ అద్భుత ప్రదర్శన దేశవ్యాప్తంగా శతాధిక ప్రదర్శనల భాగ్యంగా భాసిల్లి చరిత్ర సృష్టించింది. స్వచ్ఛగంగా – స్వచ్ఛ భారత్: 'భగీరథ విలాసం' ఇతి వృత్తంగా చేసుకుని, పరిశుద్ధమైన తాగునీటి ప్రాముఖ్యతను
పర్యావరణ పరి రక్షణను చాటిచెప్పేలా ఈ నృత్య రూపకాన్ని మలిచారు. మహా విశాఖ వైభవం, శ్రీకృష్ణ లీలలు, సొసైటీ ఫర్



ఫ్యూచర్, యూత్ నెవర్ స్లీప్స్ వంటి నృత్య రూపకాలు ఆయన సృజ నాత్మకతకు అద్దం పడతాయి.
ప్రత్యేకంగా చెప్పాల్సింది
"వందేమాతరం" రంగస్థల నాటకం.. రాష్ట్ర ప్రభుత్వం 2000 వ ఏడాది లో నిర్వహించిన నంది నాటకోత్సవాల్లో ప్రయోగాత్మక నాటకంగా విమర్శకుల విశేష ప్రశంసలు పొందింది.
నాటక రంగంలో శతాబ్ది ప్రతిభ నటన, దర్శకత్వ రంగాల్లోనూ విక్రమ్ కుమార్ తన మార్కును స్పష్టంగా చూపించారు. కన్యాశుల్కం, సత్య హరిశ్చంద్ర, బొబ్బిలి యుద్ధం వంటి చారిత్రక, పౌరాణిక, సామాజిక నాటకాల్లో ప్రధాన పాత్రలు పోషించారు. ఆయన దర్శకత్వం వహించిన నాటకాలు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం, యూజీసీని న్యాక్ కమిటీ సభ్యులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక రంగానికి ఆయన చేసిన నిరంతర సేవలకుగాను అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి: ఏపీ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవ ఉత్తమ పురస్కారం, బెస్ట్ ప్రమోటర్ ఆఫ్ ఇండియన్ కల్చర్ అవార్డు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ డ్యాన్స్ కాంగ్రెస్ ఎక్సలెన్సీ అవార్డు (ఒడిస్సా గవర్నర్ చేతుల మీదుగా). రాష్ట్రీయ కళాపోషక్ సమ్మాన్ (కేంద్ర న్యాయ శాఖ మంత్రి చేతుల మీదుగా) జగదేవ్ ఎక్సలెన్సీ అవార్డు నాట్య కళాపోషక అవార్డు. 39వ
పీఆర్ఎస్ఐ జాతీయ సదస్సులో 'బెస్ట్ ఎన్జీవో ఫర్ సీఎస్ఆర్' పురస్కారం అందుకున్నారు.

## అనంత ప్రశాంతతనిచ్చే ఆలయం



ఉత్తరాఖండ్‌లోని అల్మోరా సమీపంలో కాసర దేవి ఆలయం ఉంది. ఆధ్యాత్మికతకు, శాస్త్రీయ రహస్యాలకు నిలయమిది. క్రీస్తుశకం రెండో శతాబ్దానికి చెందిన ఈ ప్రాచీన ఆలయం, భూమిపై అత్యంత శక్తిమంతమైన అయస్కాంత క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి పరిసరాల్లో అద్భుత విశ్వశక్తి ఉందని విశ్వసిస్తారు. ఆ శక్తివల్లే ఇది ధ్యానపరులను, మేధావులు, కళాకారులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రపంచం నలుమూలల నుంచి ఎందరెందరో ఇక్కడికొచ్చి ధ్యానం చేస్తుంటారు. స్వామి వివేకానంద, విశ్వకవి రవీంద్రుడు వంటి మహనీయులు కూడా ఇక్కడికి వచ్చారు. గొప్ప ప్రశాంతతను అనుభూతి చెందారు. ఆధ్యాత్మిక శోధనలో ఉన్నవారికి ఇదొక దివ్యమైన ప్రదేశమంటే అతిశయం కాదు.హిమాలయాలకు సమీపంలో ఉన్న ఈ ఆలయం.. చుట్టూ మంచు శిఖరాలతో అద్భుత ప్రకృతి సౌందర్యం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. భౌగోళిక పరిశోధనల ప్రకారం, ఈ ప్రాంతంలోని ప్రత్యేక అయస్కాంత క్షేత్రం మానసిక ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందిస్తుందని భక్తుల బలమైన నమ్మకం. ప్రకృతి ఒడిలో ధ్యానం చేయడం వల్ల కలిగే అనుభూతి వర్ణనాతీతం. యోగసాధన, ఆధ్యాత్మిక అన్వేషణలో ఉన్నవారికి.. ఈ ప్రదేశం ఒక సరికొత్త లోకాన్ని పరిచయం చేస్తుంది. మనసును అనంతమైన ప్రశాంతతతో నింపుతుంది. జీవితంలో ఒక్కసారైనా సందర్శించాల్సిన పుణ్యక్షేత్రమిది.

# శ్రీ త్యాగరాయగానసభ లో నేడు జరిగిన సంగీత విభావరిలు







హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 3 :
**ఈ కార్యక్రమాలు అన్నీ trinet live మరియు గానసభ టీవీ ,యూట్యూబ్ చానెల్ లో ప్రత్యక్ష ప్రసారం జరిగాయి, లైవ్ లింక్ కోసం యూట్యూబ్ లో trinet live అని టైప్ చేస్తే అన్ని కార్యక్రమాలు చూడవచ్చు**










# అచ్యుతం కేశవం కృష్ణ దామోదరం

కర్షతీతి కృష్ణః- అన్నారు. అందరినీ ఆకర్షించేవాడు కృష్ణుడు అని అర్థం. శ్రీకృష్ణుని రూపం సమ్మోహనం. కీర్తనం ఆనందభరితం. కథా శ్రవణం ముక్తి దాయకం. మన ఆరాధ్య దైవమైన ఆ స్వామి భగవద్గీతను ఉద్బోధించి, యుద్ధభూమిలో అర్జునుని కర్తవ్యోన్ముఖుణ్ని చేశాడు. నిండుసభలో పరాభవానికి గురైన ద్రౌపదికి అనంత వస్త్రాన్నిచ్చి రక్షించాడు. ఎందరో రాక్షసులని సంహరించి, భూ భారాన్ని తగ్గించి, తన అవతార పరమార్థాన్ని లోకానికి తెలియబరిచాడు. ఈ చరాచర సృష్టికి కారకుడు, పాలకుడు- ఆ గోపాలకృష్ణుడే.
పూర్వం పృశ్ని-సుతపుడు అనే దంపతులు శ్రీమహావిష్ణువు తమకు మూడుసార్లు పుత్రుడిగా జన్మించాలని.. పన్నెండువేల సంవత్సరాలు తపస్సు చేశారు. ప్రసన్నుడైన స్వామి- వారి ఆశ నెరవేరుస్తానన్నాడు. తొలి జన్మలో వారికి పృశ్నిగర్భుడు పేరుతో జన్మించాడు. రెండో జన్మలో అదితి-కశ్యపులుగా పుట్టిన వారికి.. వామనుడిగా, మూడో జన్మలో దేవకి-వసుదేవులుగా జన్మించిన వారికి.. శ్రీకృష్ణుడి రూపంలో అవతరించాడు. ఆ కృష్ణపరమాత్ముని కథలు భారత భాగవతాల్లోనే కాదు.. శ్రీదేవీ భాగవతం, హరివంశం, పద్మ, మార్కండేయ, బ్రహ్మాండ పురాణాల్లోనూ కనబడతాయి.

**బరువు పెరిగిన బాలకృష్ణుడు**
శ్రీకృష్ణలీలలు తరింపజేస్తాయి. పూతన వధ, శకటాసుర, బకాసుర, వత్సాసురాది రాక్షస సంహారం.. కాళియ మర్దనం వంటివి ఎన్నిసార్లు విన్నా తనివితీరదు. ఒకరోజు యశోదాదేవి కృష్ణుణ్ణి తన ఒళ్లో కూర్చోబెట్టుకుని ముద్దులాడుతోంది. ఉన్నట్టుండి అతడు బరువు పెరుగుతుంటే అయోమయంగా అనిపించింది. బరువు మోయలేక.. ఒళ్లోంచి దించి, లోనికెళ్లింది. ఒంటరిగా ఉన్న కృష్ణుణ్ణి చూశాడు- కంసుడు పంపగా వచ్చిన తృణావర్తుడనే రాక్షసుడు. కృష్ణుణ్ని చంపాలని సుడిగాలి రూపంలో అతణ్ని ఎత్తుకుని గగనమార్గం పట్టాడు. చేతిలో ఉన్న బాలకృష్ణుడి బరువు క్రమంగా పెరుగుతుంటే.. మోయలేక అవస్థ పడుతున్నాడు. అంతలో తృణావర్తుడి కంఠాన్ని పట్టుకున్నాడు కృష్ణుడు. ఆ పట్టుకు తట్టుకోలేక, బాధ భరించలేక హాహాకారాలు చేస్తూ రాక్షసుడు నేలకూలగా.. రేపల్లెవాసులంతా ఆశ్చర్యపోయారు. నింగి నుంచి క్షేమంగా భూమికి చేరిన కన్నయ్యని చూసి వారంతా ఆనందభరితులయ్యారు.

**ఆ లీలలు.. మహోపదేశాలు**
శ్రీకృష్ణుడు బాల్యం నుంచే తన లీలలతో ఆనందాన్ని పంచుతూ జ్ఞానోపదేశం చేశాడు. యశోదాకృష్ణుడు వెన్నదొంగగా ప్రసిద్ధుడు. పెరుగును చిలికితేనే వెన్న వెలికి వస్తుంది. మనలోని మేధ, తృష్ణ అనే పెరుగును చిలికి జ్ఞానమనే వెన్నను అందుకోవాలన్న సందేశాన్ని అందించాడు. గోపికల నీళ్లకుండలను రాళ్లు విసిరి పగలగొట్టేవాడు. కుండ దేహానికి ప్రతీక అయితే అందులోని నీళ్లు అహంకారం. శరీరమనే భాండం నుంచి అహంకారం తొలగినప్పుడే జీవికి ముక్తి లభిస్తుందని తెలియజేసిన ఇలాంటి స్వామి లీలలెన్నో. అవి బాల్యంతోనే ఆగిపోలేదు. కుచేలుని వృత్తాంతం ద్వారా స్నేహం గొప్పదనం, తులసిదళంతో తూగడంతో భక్తి వైశిష్ట్యం, వంకర శరీరంతో ఉన్న కుబ్జ అనే దాసిని అనుగ్రహించడం ద్వారా సర్వమానవ సమానత్వం, విదురుని ఆతిథ్యం స్వీకరించడంతో భక్తవాత్సల్యం, పాండవ పక్షపాతంతో శిష్టజన రక్షణం, గీతోపదేశంతో మానవులు ఆచరించాల్సిన ధర్మసూత్రాలు, మోక్షమార్గాలు- ఇలా ప్రతి ఘట్టం విశిష్టమైంది, విలక్షణమైంది.

**అష్ట సంఖ్య.. ప్రాముఖ్యత!**



శ్రీకృష్ణ పరమాత్ముని కథలో అష్టమ సంఖ్యకున్న ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. ఆ దేవాధిదేవుడు పుట్టిన తిథి అష్టమి. అంటే ఎనిమిదవ తిథి. దేవకీ వసుదేవులకు కృష్ణుడు ఎనిమిదవ సంతానం. ఆ స్వామికి అష్టభార్యలున్నారు. దశావతారాల్లో కృష్ణావతారం ఎనిమిదవది. ఆ స్వామిని జపించే 'ఓం నమో నారాయణాయ' మంత్రంలో ఎనిమిది అక్షరాలున్నాయి. ఇలా ఏది చూసినా ఎనిమిదే. అష్టైశ్వర్యాలను ప్రసాదించే అష్టలక్ష్ములు.. ఆయన దేవేరి అయిన లక్ష్మీదేవి స్వరూపాలే. అందుకే ఆ స్వామికి సాష్టాంగ (సంఅష్టాంగ) నమస్కారం ఆచరించాల్సిందే.

**విశ్వరూప ప్రదర్శనం**
శ్రీకృష్ణభగవానుడు ఆరుసార్లు తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. 1. మొదటిసారి తల్లి ఒడిలో పడుకుని శైశవ దశలో.. నిద్రలో ఆవలిస్తూ తన నోటిలో సముద్రాలు, సూర్యచంద్రులు, పంచభూతాలు, త్రిలోకాలు, సమస్త జీవరాశులు ఆ తల్లికి చూపించాడు. 2. మన్ను ఎందుకు తిన్నావు, నోరు తెరవమన్న యశోకు 14 భువనాలు ప్రదర్శింపజేశాడు. 3. ధనుర్యాగానికి బలరామకృష్ణులని తీసుకురమ్మని.. కంసుడు పంపిన అక్రూరుడికి- విశ్వరూపాన్ని దర్శింపజేశాడు. 4. శ్రీకృష్ణ రాయబార ఘట్టంలో తనను బంధించవచ్చిన దుర్యోధనాదులని మూర్ఛపోయేట్లు చేసి, ధృతరాష్ట్రునికి కళ్లిచ్చి.. విశ్వరూపం చూపాడు. 5. కురుక్షేత్ర సంగ్రామంలో బంధుమిత్ర సహోదరులని చూసి అస్త్ర సన్యాసం చేసిన అర్జునుడికి గీతోపదేశం చేసి, తర్వాత విశ్వరూపం చూపాడు. 6. 'యుద్ధం ఆపగలిగేవాడివి అయ్యుండీ, ఆపలేదు' అని నిందించిన ఉద్దాలక మహర్షికి- 'దుష్టశిక్షణ కోసం జరిగిన యజ్ఞమే కురుపాండవ యుద్ధం, అదే తన అవతార లక్ష్యం' అని స్పష్టపరిచి, జ్ఞానోదయం కలిగించాడు. ఆ మహర్షి కోరిక మేరకు విశ్వరూపాన్ని చూపించి ఆనందపరిచాడు.

**శ్రీకృష్ణ మందిరాలు**
కృష్ణుణ్ణి ఆరాధించే భక్తుల కోసం వెలసిన ఆలయాలెన్నో. ద్వారకలో, ఉడిపిలో శ్రీకృష్ణుడిగా, మధురలో బాలకృష్ణుడిగా, పూరీలో జగన్నాథుడిగా, గురువాయూర్‌లో గురువాయూరప్పగా పూజలందుకుంటున్నాడు. కర్ణాటక దొడ్డమల్లూరులో ఒక చేతిలో వెన్నముద్దతో, మరో చెయ్యి నేలకు ఆనించి పారాడే కన్నయ్య నవనీత గోపాలుడిగా, గండిపూర్‌లో ఆరడుగుల ఎత్తులో మురళీకృష్ణుడిగా, పశ్చిమబెంగాల్ మాయాపూర్‌లో అష్టనాయికా రమణుడిగా, గోవాలో తల్లితో కలిసి దేవకీ నందనుడిగా, కృష్ణాజిల్లా మొవ్వలో రుక్మిణీ సత్యభామా సమేతుడైన వేణుగోపాలస్వామిగా, చిట్యాలలో మందహాసంతో మోహనకృష్ణుడిగా వెలసి భక్తులను తరింపజేస్తున్నాడు.


edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136